# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 128 | హైదరాబాద్ | శుక్రవారం 07-11-2025 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

క్రికెటర్ హర్లీన్ డియోల్ చిలిపి ప్రశ్న..

## నేను అవేమీ పట్టించుకోనన్న ప్రధాని

# విద్యార్థులను బలి పశువులను చేస్తున్న
# ఫీజు రీయింబర్స్‌మెంట్ వివాదం..

నిరుపేదలు, సామాన్య మధ్యతరగతి పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే ఆశయంతో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫీజ్ రీఎంబర్స్ మెంట్ వ్యవహారం ఇప్పుడు పూర్తిగా నీరుగారిపోతోంది.. ప్రభుత్వం నుంచి సమయానికి పైకం అందక ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు లబోదిబోమంటున్నాయి.. కాలేజీ సిబ్బందికి జీతాలు చెల్లించలేక ఉస్సూరుమంటున్నాయి.. దీంతో విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారిపోయాయని చెప్పవచ్చు.. ఎందుకంటే ప్రభుత్వం బకాయి ఫీజులను చెల్లించేంత వరకు విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల యాజమాన్యాలు కట్టడి చేశాయి.. దాంతో పై చదువులు చదవాలన్న, చిన్నా చితకా ఉద్యోగాలు చేయాలన్నా వీలు లేని పరిస్థితుల్లో విద్యార్థి లోకం తల్లడిల్లుతోంది.. అంతో ఇంతో ఉన్న వాళ్లు కాలేజీ బకాయిలు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారు.. కనీసం అప్పు చేయలేని పరిస్థితుల్లో ఉన్న తల్లిదండ్రులు ఏమి చేయలేక ఉండిపోతున్నారు.. ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తుందని ఆశతో చూస్తూ ఉన్నారు..ఈ క్రమంలో ఒకటి రెండు ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు కోర్టుకు వెళ్లడం..తీర్పు వారికి అనుకూలంగా రావడం జరిగింది.. మిగిలిన కాలేజీల యాజమాన్యాలు కూడా కోర్టును ఆశ్రయించే పనిలో పడ్డాయి.. విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు..అసలు ఈ ఫీజ్ రీ యంబర్స్మెంట్ ప్రక్రియ వెనుకాల ఏదైనా కుట్ర కోణం దాగి ఉందా..? అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.. ఇందులో వాస్తవం ఏమిటి అన్నది చూడాలి...

12లో



## నేటి భారతం

- విద్యార్థి కలలు ప్రభుత్వ విధానాల వేగంతో నడవాలి..
- ఆలస్యం అంటే ఆశల మంటలు చల్లారిపోతాయి.
- ఫీజు రీయింబర్స్‌మెంట్ కేవలం పథకం కాదు.. అది పేద విద్యార్థి భవిష్యత్తుకి బలమైన పునాది..
- విద్యార్థి ఫీజు నిలిపితే దేశ అభివృద్ధి ఆగిపోతుంది..
- విద్యలో పెట్టుబడి అంటే భవిష్యత్తుకు పెట్టుబడి....
- కాగితాలపై సంతకం కాకుండా.. విద్యార్థి జీవితంపై ముద్ర వేసే నిర్ణయం కావాలి..
- పేద విద్యార్థికి సర్టిఫికేట్ కంటే విలువైనది లేదు.. దాన్ని నిలిపివేయడం అంటే భవిష్యత్తు తలుపు మూయడమే.
- లెక్చరర్ జీతం ఆగితే బోధన ఆగుతుంది.. విద్యార్థి సర్టిఫికేట్ ఆగితే ప్రగతి ఆగుతుంది..
- విద్యలో అవరోధం అంటే సమాజంలో వెనుకడుగు వేయడమే.. ప్రభుత్వం ముందడుగు వేయాలి.
- ఫీజు రీయింబర్స్‌మెంట్ పేదలకు ఒక ఆశతో కూడిన కాంతి.. దానిని చీకటిలో ముంచొద్దు.. వారి జీవితాలను అంధకారం చేయొద్దు..

– దోనాల శ్రీకాంత్ రెడ్డి
పాత్రికేయుడు..

### పార్టీ ముఖ్య నాయకులకు
## సీఎం కీలక ఆదేశాలు


11లో

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం లేకుండా కలిసికట్టుగా పని చేయాలని సూచన
- మంత్రులందరికీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి
- ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని సూచన

### ఈనెల 21న తిరుమలకు
## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము


11లో

- తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన
- 20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం
- ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం
- రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష

### డ్రగ్, గన్ కల్చర్‌కు
## కేటీఆరే మూలం

:మంత్రి తుమ్మల విమర్శలు


11లో

- రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధి ఆగలేదన్న తుమ్మల
- పారిశ్రామికవేత్తలు వెళ్లిపోతున్నారన్నది అవాస్తవమని వ్యాఖ్య
- ఎన్నికల ఫలితాలు చూసైనా బీఆర్ఎస్ నేతలు మారాలని హితవు

### వరుస ప్రమాదాలపై
## సీఎం చంద్రబాబు ఆవేదన

వ్యవస్థాగత లోపాలపై కీలక వ్యాఖ్యలు


11లో

- కొన్ని రాష్ట్రాల నామమాత్రపు రిజిస్ట్రేషన్లతోనే అసలు సమస్య అన్న సీఎం
- టెక్నాలజీ వాడితే ప్రమాదాలు అరికట్టవచ్చన్న చంద్రబాబు
- కాశీబుగ్గ ఘటన క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని స్పష్టీకరణ
- ప్రమాదాల నివారణకు పటిష్ట రెగ్యులేటరీ అథారిటీ అవసరమన్న ముఖ్యమంత్రి
- ప్రజల భద్రత కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం


11లో

### ప్రపంచకప్ విజేతలకు
## టాటా కానుక..

- జట్టులోని ప్రతి సభ్యురాలికి టాటా సియెర్రా కారు బహుమతి
- త్వరలో విడుదల కానున్న కారు మొదటి బ్యాచ్‌ను క్రీడాకారిణులకు కేటాయింపు
- మహిళా జట్టును అభినందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## బిహారీల ఎదురుచూపులు ఫలిస్తాయా?

బుద్ధుడి కాలంలో నిజాయతీ, నిష్పాక్షికత కలిగిన వారిని గణ సంఘాల ఎన్నికల బాధ్యతలు చూసే 'శలాక గహపక' అనే పదవిలో నియమించేవారు. ఒక రకంగా అది ఈనాటి ఎలక్షన్ కమిషనర్ వంటిది. ఇలా ప్రపంచం మొత్తమ్మీద ప్రజాస్వామ్యం పాదుగొన్న మొట్టమొదటి ప్రాంతాల్లో ఒకటిగా (లిచ్ఛావి గణతంత్రం, వైశాలి) గుర్తింపు పొందిన బిహార్- స్వతంత్ర భారతంలో కొన్ని దశాబ్దాల పాటు 'అరాచక రాజ్యం'గా పరువుమాసింది. జనాభా పరంగా మూడో అతిపెద్ద రాష్ట్రమైన అది పేదరికం కోరల్లోంచి బయటపడలేక ఇప్పటికీ అల్లాడుతోంది. మానవాభివృద్ధి సూచీలో మిగిలిన రాష్ట్రాల కంటే అట్టడుగున ఉన్న బిహార్‌లో జనజీవితాలకు సరికొత్త ప్రగతి వెలుగులు అద్దుతామంటూ పోటాపోటీ ప్రతిజ్ఞలెన్నో చేసిన పార్టీల ప్రచార హోరు సద్దుమణిగింది. 243 స్థానాలు కలిగిన ఆ రాష్ట్ర శాసనసభకు ఎన్నికల్లో భాగంగా నేడు 121 చోట్ల తొలిదశ పోలింగ్ జరగనుంది. 2020 ఎలక్షన్లలో వీటిలోని దాదాపు అరవైశాతం సీట్లు గెలుచుకున్న ఎన్డీయేనే మళ్లీ విజయధ్వజాన్ని ఎగరేస్తుందా? 'మార్పు' నినాదంతో బరిలోకి దిగిన 'మహా గఠ్‌బంధన్' కూటమి ఏమైనా చరిత్రను తిరగరాస్తుందా? కొత్తగా బరిలోకి దిగిన ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ ఎవరి ఓట్లకు గండికొట్టనుంది? ఈ ప్రశ్నలకు సమాధానాలిచ్చే ప్రజాతీర్పు వెలువడే నవంబర్ 14కోసం దేశమంతా అమితాసక్తితో ఎదురుచూస్తోందిప్పుడు!

పొట్టకూటికోసం వలసలు పోవాల్సిన దుస్థితిని పరిమార్చి స్వరాష్ట్రంలోనే తమకు ఉపాధి అవకాశాలను కల్పించాలని బిహారీలు, ముఖ్యంగా అక్కడి యువత గట్టిగా గళమెత్తుతోంది. వారి కలలను నిజం చేసేందుకుగానూ తాము గెలిస్తే వచ్చే అయిదేళ్లలో కోటి సర్కారీ కొలువులను కల్పిస్తామని ఎన్డీయే ప్రతిన పూనింది. అంతేనా! మేమొస్తే ఇంటికొక ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇస్తామని 'మహా గఠ్‌బంధన్' ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్ వరదానం చేశారు. 2.97కోట్ల కుటుంబాలు కలిగిన బిహార్‌లో ఈ హామీని నిజంగా అమలు చేయాలంటే- రక్షణ బలగాల సిబ్బంది కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల(సుమారు 2.15కోట్ల మంది) కంటే ఎక్కువ మందిని ఈ ఒక్క రాష్ట్ర సర్కారీ యంత్రాంగంలోనే కొలువుతీర్చాలి! అంతమందికి కనీస మొత్తంలో జీతాలివ్వడానికే ప్రస్తుత బిహార్ బడ్జెట్‌కు రెట్టింపు స్థాయిలో నిధులు కావాలి! 2023 కులగణన ప్రకారం, ఎనభై లక్షల మంది గ్రాడ్యుయేట్లు మాత్రమే ఉన్న ఆ రాష్ట్రంలో కోట్లాది సర్కారీ కొలువుల భర్తీ అసలెలా సాధ్యం? తాయిలాల ప్రకటనలతో ఓటర్లను బుట్టలో వేసుకోవాలనే రాజకీయ ఎత్తుగడలు ఎంతమేరకు సమర్థనీయం?

ఉపాధిని వెతుక్కుంటూ బిహార్‌లో పురుషులు పెద్దసంఖ్యలో పరాయి రాష్ట్రాలకు వెళ్తుంటారు. స్థానికంగా ఉంటూ కుటుంబ బాగోగులను తమ భుజానమోసే స్త్రీలే ఎలక్షన్ ఫలితాలను ఎక్కువగా శాసిస్తారు. అందుకోసమే అధికార, ప్రతిపక్షాలు మహిళల ఓట్లపై గురిపెట్టి పలు సంక్షేమ పథకాలను ప్రకటించాయి. కానీ, వాస్తవ మహిళా సాధికారతకు తోడ్పడే పాలనాధికారంలో వారికి సముచిత భాగమివ్వడంపై మాత్రం ఎవరూ దృష్టిసారించలేదు. పోలింగ్ రెండు దశల్లో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 204 స్థానాల్లో పోటీచేస్తున్న ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు 12.69 శాతం టికెట్లనే స్త్రీలకు ఇచ్చాయి. 202 సీట్లలో బరిలోకి దిగిన జేడీయూ, భాజపాలు 12.87శాతం అభ్యర్థిత్వాలనే మహిళలకు కేటాయించాయి. చట్టసభల్లో మూడో వంతు స్థానాలు స్త్రీలకు దక్కాలన్న ఆదర్శాలు ఇలా నీరుగారిపోయాయి. కుల సమీకరణాలూ నేరచరిత నేతల ప్రభావం ఎక్కువగా ఉండే రాజకీయాలకు ఆలవాలమైన బిహార్‌లో శాంతిభద్రతలు ఇప్పుడిప్పుడే మెరుగుపడుతున్నాయి. మౌలిక సదుపాయాల విస్తరణ, ఉపాధికల్పనలతో తమ రాష్ట్రం నిజమైన అభివృద్ధికి నోచుకోవాలన్నది సగటు బిహారీల ఆకాంక్ష! దాన్ని సాకారం చేసేందుకు చిత్తశుద్ధితో పరిశ్రమించడమే ఈ ఎన్నికల్లో విజయ వరమాలను అలంకరించుకోబోయే పార్టీల లక్ష్యం కావాలి!

# పితానికి మంత్రి యోగం..

ఏలూరు, నవంబర్ 6,

మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తన కంటూ ఒక రోజు వస్తుందని బలంగా నమ్ముతున్నారు. తన ప్రధాన అనుచరులకు కూడా ఇదే చెబుతున్నారట. పితాని సత్యనారాయణ సీనియర్ నేతగా ఆయన పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక సామాజికవర్గానికి బలమైన నేత. ఆయన వెంటే లక్కు ఉంటుందని అందరూ భావిస్తారు. పార్టీ మారినా అధికారంలోకి రావడమే కాకుండా మంత్రి పదవి కూడా ఇంటికి వచ్చి తలుపుతడుతుందని ఆయన అనుచరులు భావిస్తారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలోకి వస్తే చాలు తమ నేతకు మంత్రి పదవి గ్యారంటీ అని విశ్వసిస్తారు ఆయన అనుచరులు. బలమైన శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణకు ఈసారి మాత్రం మంత్రివర్గంలో స్థానం దక్కలేదు. పితాని సత్యనారాయణ కు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవి దక్కింది. ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చినా చంద్రబాబు పితానికి ఆలస్యంగానైనా మంత్రి పదవి ఇచ్చారు. బలమైన శెట్టి బలిజ సామాజిక వర్గం కావడం, ఆయన సామాజిక వర్గం ఐదారు శాసనసభ నియోజకవర్గాల్లో బలంగా ఉండటంతో ప్రతి పార్టీ ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ఎప్పుడూ జరుగుతుంది. పెనుగొండ, ఆచంట నుంచి నాలుగు సార్లు పితాని సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు మంత్రి పదవిని దక్కించుకున్నారు. శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన పితాని సత్యనారాయణ కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఒక వెలుగు వెలిగారు. ఆయన తొలుత వైసీపీలో చేరాలనుకుని 2014లో ఆయన టీడీపీలో చేరి తిరిగి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో జగన్ హవా ముందు ఆయన ఓటమి పాలయినా పార్టీలో ఉండి తిరిగి గెలుపొందారు. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో ఆచంట నియోజకవర్గం నుంచి పితాని సత్యనారాయణ గెలిచారు. ఇటు కూటమి కూడా అధికారంలోకి వచ్చింది. కానీ మంత్రి పదవి మాత్రం దక్కలేదు. ఆయన స్థానంలో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వాసంశెట్టి సుభాష్ కు మంత్రి పదవి దక్కింది. వాసంశెట్టి సుభాష్ కూడా శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన వారే. దీంతో పితాని సత్యనారాయణకు మంత్రి పదవి దక్కకుండా పోయింది. రామచంద్రాపురం నియోజకవర్గం నుంచి తొలిసారి గెలిచిన వాసంశెట్టి సుభాష్ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని, తమ నేత పితాని సత్యనారాయణకు ఖచ్చితంగా విస్తరణలో కేబినెట్ లో చోటు దక్కుతుందని జోరుగా ప్రచారం చేస్తున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి. అయితే పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టున్న నేత పితానికి మంత్రి పదవి ఇస్తారా? వాసంశెట్టిని కొనసాగిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.



# రాజకీయాలకు పురందరేశ్వరి గుడ్ బై

రాజమండ్రి, నవంబర్ 6,



రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు పురంద్రీశ్వరి సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. రాజకీయాల నుంచి వైదొలగాలని భావిస్తున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుమారుడు హితేశ్ చెంచురామ్ వచ్చే ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈ మేరకు కుటుంబ సభ్యుల నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల కాలంలో నారా చంద్రబాబు నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుటుంబాల మధ్య సయోధ్య నెలకొనడంతో వచ్చే ఎన్నికల్లో ఆయనను పోటీకి దింపాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాల నుంచి రిటైర్ అయ్యారు. ఆయన పుస్తకాలు రాసుకుంటూ, మనవళ్లతో గడుపుతూ కాలక్షేపం చేస్తున్నారు. రాజకీయాల్లోకి తన కుమారుడు హితేశ్ చెంచురామ్ ను ఎప్పటి నుంచో రాజకీయాల్లోకి తీసుకురావాలని భావించినా కొన్ని అడ్డంకుల కారణంగా అది సాధ్యం కాలేదు.. ఇప్పుడు దగ్గుబాటి పురంద్రీశ్వరి రాజకీయాల్లో ఉన్నారు. ఆమె రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలిగా ఉన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు 1990వ దశకంలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నేత. ఆయన రాజకీయాలకు దూరం కావడంతో పాటు పురంద్రీశ్వరి కూడా అదే నిర్ణయానికి వచ్చేటట్లు కనపడుతుంది. ఆమె కేద్రమంత్రిగా పనిచేశారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యురాలిగా పనిచేశారు. ఆమె కూడా ఇక రాజకీయాల నుంచి రిటైర్ మెంట్ తీసుకుని కుమారుడు హితేశ్ చెంచురామ్ ను రాజకీయాల్లోకి తీసుకు వచ్చి తమ కుటుంబం నుంచి ఒకరు రాజకీయాల్లో కొనసాగేలా చూడాలన్నది కుటుంబ సభ్యుల నిర్ణయంగా కనిపిస్తుంది. అయితే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను ఎక్కడి నుంచి పోటీ చేయించాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదంటున్నారు. 2019 ఎన్నికలకు ముందే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ వైసీపీ లో చేరారు. అయితే నాడు ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన విదేశాల్లో ఎక్కువ కాలం ఉన్నందున కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినందున ఆయన స్థానంలో 2019 ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇక పురంద్రీశ్వరికి కూడా కేంద్ర మంత్రి పదవి రాకపోవడంతో ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పాలని భావిస్తున్నారట. అందుకే వచ్చే ఎన్నికల్లో దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ టీడీపీ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని, ఇందుకు చంద్రబాబు కూడా ఓకే చెప్పినట్లు పార్టీ వర్గాల్లో నడుస్తుంది. దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయట.

# జనసేన ఎమ్మెల్యే పై కుట్ర జరుగుతుందా?

**దీంతో లోకం మాధవి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే జనసేన నేతలు మాత్రం మత్స్యకారుల వెనక కూటమి పార్టీలకుచెందిన నేతల ప్రమేయం ఉందని అనుమానిస్తున్నారు. జనసేనను నియోజకవర్గంలో ఇబ్బంది పెట్టేందుకు ఇలాంటి చర్యలకు కూటమి పార్టీలోని మిత్రులే ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తున్నారు**

విజయనగరం, నవంబర్ 6,

జనసేన ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి కూటమి పార్టీలోని నేతలకు అస్సలు పడటం లేదు. గత ఎన్నికల్లో అనూహ్యంగా విజయనగరం జిల్లా నెలిమర్ల నుంచి లోకం నాగ మాధవి జనసేన టిక్కెట్ తెచ్చుకున్నారు. కూటమి పార్టీల ఐక్యతతో మాధవి నెలిమర్ల నుంచి గెలుపొందారు. అయితే గెలిచిన నాటి నుంచి లోకం మాధవికి, నియోజకవర్గంలోని టీడీపీ నేతలకు మధ్య గ్యాప్ బాగా పెరిగింది. టీడీపీ నేతలను కేర్ చేయకపోవడంతో పాటు తనకు కావాల్సిన వారికే పనులు కట్టబెట్టడం వంటివి మాధవిపై టీడీపీ నేతలకు ఆగ్రహం కలిగించాయి. దీంతో గత కొంతకాలంగా సోషల్ మీడియాలో లోకం మాధవికి వ్యతిరేకంగా కూటమిలోని మిత్రులే పోస్టులు పెడుతున్నారు. అధికారులకు కూడా ఎమ్మెల్యే మాధవి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారట. తాను తప్ప ఎవరేం చెప్పినా పనులు చేయవద్దంటూ అందరి అధికారులకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఎవరి సిఫార్సు లేఖలను పరిగణనలోకి తీసుకోవద్దని కూడా హుకుం జారీ చేశారు. దీంతో ఈ విషయాన్ని టీడీపీకి చెందిన నాయకులు తమ పార్టీ నాయకత్వానికి, జిల్లా మంత్రికి కూడా తెలియజేసినా లోకం మాధవి డోన్ట్ కేర్ అంటుండటంతో ఏమీ చేయలేక నిస్సహాయతతో ఉండిపోయారంటున్నారు. అయినా సరే వచ్చే ఎన్నికల నాటికి లోకం మాధవిని పూర్తిగా సైడ్ చేసే పనిలోనే కూటమి పార్టీలోని నేతలు ఉన్నారన్నది మాధవి అనుచరులు చెబుతున్నారు. కానీ మాధవి మాత్రం తగ్గేదేలేదంటూ తన పని తాను చేసుకు వెళుతున్నారు. తాజాగా జరిగిన ఘటన వెనక కూడా కూటమి నేతల ప్రమేయం ఉందని మాధవి అనుమానిస్తున్నారు. లోకం మాధవిపై మత్స్యకారులు తిరగబడ్డారు. తుపాను సమయంలో తమకు రేషన్ అందలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు రేషన్ పంపిణీ చేయడానికి వెళ్లిన లోకం మాధవిని అడ్డుకున్నారు. పూసపాటి రేగ మండలం కోనాడ గ్రామంలో ఈ ఘటన జరిగింది. అందరికీ ఒకేలా పరిహారం, రేషన్ అందించాలని, వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. దీంతో లోకం మాధవి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే జనసేన నేతలు మాత్రం మత్స్యకారుల వెనక కూటమి పార్టీలకుచెందిన నేతల ప్రమేయం ఉందని అనుమానిస్తున్నారు. జనసేనను నియోజకవర్గంలో ఇబ్బంది పెట్టేందుకు ఇలాంటి చర్యలకు కూటమి పార్టీలోని మిత్రులే ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మరి కూటమి నేతల మధ్య కీచులాటలు ఎక్కడకు దారితీస్తాయన్నది క్యాడర్ లో ఆందోళన కలిగిస్తుంది.

# ఇక ఏఐ సాయంతో తిరుమల దర్శనం




తిరుమల, నవంబర్ 6,

తిరుమల శ్రీవారి దర్శనం కోసం కొండకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే సాంకేతికత సాయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో శ్రీవారి భక్తులకు రెండు గంటల్లోగా దర్శనం కల్పించే ఆలోచనను టీటీడీ గతంలో చేసింది. అయితే దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావటంతో పాటుగా కొంతమంది నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. ఏఐ సాయంతో రెండు గంటల్లో శ్రీవారి దర్శనం గురించి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియపై కాస్త వెనుకడుగు వేసిన టీటీడీ .. మరోసారి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించే ఆలోచన చేస్తోంది. ఈ విషయాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఏఐ సాయంతో తిరుమల శ్రీవారి దర్శనం గురించి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐ ద్వారా రెండు గంటల్లో శ్రీవారి దర్శనం కల్పించాలనే ఆలోచన గతంలో చేసినట్లు బీఆర్ నాయుడు వివరించారు. అయితే ఓ వర్గం నుంచి వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. టీటీడీ నూతన ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆధ్వర్యంలో త్వరలోనే ఈ ఏఐ ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కిస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తాము బాధ్యతలు చేపట్టిన తర్వాత తిరుమల అన్నప్రసాదాల్లో మార్పులు వచ్చాయని బీఆర్ నాయుడు చెప్పుకొచ్చారు. భక్తులకు రుచికరమైన భోజనం అందిస్తున్నామని.. లడ్డూ ప్రసాదంలోనూ చాలా మార్పులు చేశామన్నారు. ప్రస్తుతం లడ్డూ ప్రసాదాలు 10 రోజులైనా నిల్వ ఉంటున్నాయని భక్తుల నుంచ్ స్పందన వస్తోందన్నారు. తిరుపతివాసులు మూడు వేల మందికి ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నామని వివరించారు. తిరుమల కాటేజీలకు దేవుడి పేర్లు పెట్టాలని నిర్ణయించామని.. టీటీడీలోని అన్యమతస్తులను కూడా కొంతమందిని ఉద్యోగాల నుంచి తొలగించామన్నారు. తిరుమల శ్రీవారి బ్రేక్ దర్శనాల విషయంలోనూ మార్పులు చేశామని బీఆర్ నాయుడు వివరించారు. ఉదయం పదిన్నరకు ఉండే బ్రేక్ దర్శనాలను తెల్లవారుజాముకు మార్చామన్నారు. శ్రీవాణ ట్రస్టు కింద 5 వేల ఆలయాల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో గుడులు, భజన మందిరాలు నిర్మించనున్నట్లు తెలిపారు. మరోవైపు తిరుమల తరహాలో టీటీడీ ఆధ్వర్యంలోని ఆలయాల్లో నిత్యాన్నదానం అమలు చేయనున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వివరించారు. తిరుపతి తిరుమల మధ్యన ఎలక్ట్రికల్ బస్సులు నడుపుతామని టీటీడీ ఛైర్మన్ చెప్పుకొచ్చారు. కేంద్ర మంత్రి కుమారస్వామి టీటీడీకి 100 ఎలక్ట్రిక్ బస్సులు ఇస్తామన్నారని.. వాటిని తిరుపతి, తిరుమల మధ్య నడపనున్నట్లు తెలిపారు. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో శ్రీవారి ఆలయం నిర్మిస్తామన్న టీటీడీ ఛైర్మన్.. కరీంనగర్‌లో రూ.30 కోట్లతో , దుబ్బాకలో రూ.4.5 కోట్లతో శ్రీవారి ఆలయాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు.

# అమరావతి చుట్టూ ఓఆర్ఆర్

రాజమండ్రి, నవంబర్ 6, (




అమరావతి రాజధాని లో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి అడుగులు శరవేగంగా పడుతున్నాయి. అందుకు సంబంధించి కీలక అప్డేట్ ఒకటి వచ్చింది. అమరావతికి మణిహారంగా నిలవనున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎందుకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియలో కదలిక వచ్చింది. 11 మండలాల్లోని 40 గ్రామాల్లో భూసేకరణకు కసరత్తు ప్రారంభం అయింది. ఈ భూ సేకరణ ప్రక్రియను పర్యవేక్షించే ప్రత్యేక అధికారిగా శ్రీవాత్సవ నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. భూ సేకరణకు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేశారు. దాదాపు 12 ప్యాకేజీలుగా విభజించి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. మొత్తం ఐదు జిల్లాల్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూ సేకరణ చేపట్టనున్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మాదిరిగా దీనిని నిర్మించనున్నారు. 11 మండలాలలోని 40 గ్రామాల్లో ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. దాదాపు 4792 ఎకరాలను సమీకరించనున్నారు. ప్రధానంగా దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, గుంటూరు తూర్పు, చేబ్రోలు, వట్టిచెరుకూరు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మేడికొండూరు, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో భూ సేకరణ చేపట్టనున్నారు. ఇప్పటికే అన్ని మండలాల రెవెన్యూ అధికారులకు షెడ్యూల్ ఇచ్చారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు నేషనల్ హైవే అధికారులతో కలిసి ఏడు మండలాల్లో పర్యటన పూర్తి చేశారు.అమరావతి రాజధాని చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళిక. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ రహదారుల సంస్థ డిపిఆర్ సిద్ధం చేసింది. ఢిల్లీలోని జాతీయ రహదారుల సమస్త ప్రధాన కార్యాలయానికి పంపింది. దాదాపు 25 వేల కోట్ల రూపాయలతో ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయాలన్నది ప్రణాళిక. హైదరాబాద్కు మణిహారంగా నిలిచే ఔటర్ రింగ్ రోడ్డు పొడవు 158 కిలోమీటర్లు. అంటే అమరావతి రాజధాని లో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తే.. అమరావతికి ఇది మణిహారంగా మారనుంది. 140 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ జరగనుంది. ఐదు జిల్లాల్లో జరిగే భూ సేకరణ కోసం ఒక్కో జిల్లాకు ఒక్కో జాయింట్ కలెక్టర్ ను నియమించింది. త్వరలో భూ సమీకరణ ప్రారంభం కానుంది.

# గగన్ యాన్‌కు రెడీ అవుతున్న భారత్

బెంగళూరు, నవంబర్ 6,



భారత అంతరిక్ష చరిత్రలో అపూర్వ ఘట్టానికి నాంది పలకనున్నారు. ఆరు దశాబ్దాల భారత అంతరిక్ష పరిశోధనల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం మొదలు కాబోతోంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చేపట్టిన మానవ సహిత అంతరిక్ష మిషన్ గగనయాన్ ప్రాజెక్టులో తొలి అడుగు వచ్చే నెలలోనే పడబోతోంది..డిసెంబర్‌లో జరగనున్న మిషన్ ఈ దిశలో మొదటి ముఖ్యమైన అడుగు. ఈ ప్రయోగంలో వ్యోమిత్రఅనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హ్యూమనాయిడ్ రోబోను స్పేస్‌లోకి పంపనున్నారు.కొన్ని సంవత్సరాలుగా మన పరిశోధన సంస్థలు ఈ ఈ స్పేస్ రోబో ను రూపొందించాయి. ఈ మిషన్‌లో ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్ సిస్టమ్, అవియానిక్స్, సేఫ్టీ ప్రోటోకాల్‌లు, లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లు వంటి భాగాలను అసలు అంతరిక్ష పరిస్థితుల్లో పరీక్షించనున్నారు. వ్యోమిత్ర స్పేస్ ఫ్లైట్ సేకరించే డేటా, భవిష్యత్తులో మానవ యాత్రల భద్రతా ప్రమాణాల కోసం కీలకంగా ఉపయోగపడుతుంది.గగనయాన్ మిషన్ భారత అంతరిక్ష చరిత్రలో కొత్త యుగాన్ని ప్రారంభించబోతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన క్రూస్ మాడ్యూల్, సర్వీస్ మాడ్యూల్, ఎస్కేప్ సిస్టమ్ వంటి కీలక టెక్నాలజీలను పరీక్షిస్తోంది. దీని లక్ష్యం ? భారతీయ వ్యోమగాములను భవిష్యత్తులో భూమి చుట్టూ కక్ష్యలోకి పంపి, సురక్షితంగా తిరిగి తీసుకురావడం.వ్యోమిత్ర ఫ్లైట్ విజయవంతమైతే, భారత్ మానవ అంతరిక్ష యాత్రకు సాంకేతికంగా సిద్ధమవుతుంది. ఇది మన ఇస్రో ధృఢ సంకల్పానికి ప్రతీక. స్వదేశీ రాకెట్ ఇంజినీరింగ్, స్పేస్ రోబోటిక్స్, లైఫ్ సపోర్ట్ టెక్నాలజీలు వంటి రంగాల్లో మనం ఎంత పురోగతి సాధించామో ఈప్రయోగం ద్వారా భారత్ ప్రపంచానికి చాటనుంది. ఇప్పటివరకు ఈ స్థాయికి చేరుకున్న దేశాలు కేవలం అమెరికా, రష్యా, చైనా మాత్రమే. గగనయాన్ ద్వారా భారత్ ఆ జాబితాలో చేరడం, శాస్త్రసాంకేతిక రంగంలో మైలురాయిగా నిలుస్తుంది.భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రస్తుతం తన చరిత్రలోనే అత్యంత విస్తృతమైన ప్రణాళికను అమలు చేస్తోంది. 2026 మార్చి నాటికి ఏడు కీలక మిషన్‌లను పూర్తి చేయడం, అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్న ఐదేళ్లలో 50 రాకెట్ లాంచ్‌లు అనే విజన్ సాధించడం ఈ వ్యూహం యొక్క ప్రధాన భాగం. ఈ ప్రణాళికలో కేవలం రాకెట్ ప్రయోగాల సంఖ్య పెరగడం మాత్రమే కాదు మానవ అంతరిక్ష ప్రయాణం, భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం,దీర్ఘకాల మిషన్‌లు వంటి కొత్త దిశల్లోనూ ఇస్రో పయనించనుంది.చంద్రయాన్ సక్సెస్ చేసి.. మంగళయాన్‌ను విజయవంతం చేసిన భారత్.. తన గగనయాన్ ప్రాజెక్టు తర్వాత మరో భారీ టార్గెట్ పెట్టుకుంది. గగనయాన్ ప్రాజెక్ట్‌ను విస్తరించి,భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం కూడా ఇందులో భాగంగా చేర్చారు. దీని కోసం ప్రభుత్వం మొత్తం బడ్జెట్‌ను ?20,193 కోట్లకు (సుమారు వి2.4 బిలియన్) పెంచింది. ఈ బడ్జెట్ కేవలం గగనయాన్ మానవ యాత్రలకే కాదు 2028 వరకు సాగే దీర్ఘకాల మిషన్‌లు, స్పేస్ స్టేషన్ మాడ్యూల్ డిజైన్, లాంగ్-డ్యూరేషన్ లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లు అభివృద్ధికి కూడా వినియోగిస్తారు. ఈ విస్తృత ప్రోగ్రామ్‌లో 600కి పైగా భారతీయ వెండర్లు, పరిశ్రమలు, టెక్ స్టార్టప్‌లు పాల్గొంటున్నాయి. ఇది స్వదేశీ పరిశ్రమలకు అంతరిక్ష రంగంలో పెద్ద అవకాశాలను తెరుస్తోంది. స్పేస్ హాబిటేషన్, రోబోటిక్ అసిస్టెన్స్, ఆటోమేటెడ్ కంట్రోల్ వంటి సాంకేతిక రంగాల్లో భారత్ తన నైపుణ్యాన్ని ప్రపంచానికి చూపించబోతోంది.

భారత స్పేస్ స్టేషన్ ? 2035 నాటికి లక్ష్యం

భారత స్పేస్ స్టేషన్ నిర్మాణానికి పునాది వేస్తోంది. ఈ ప్రాజెక్ట్ 2035 నాటికి పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుత బడ్జెట్‌లోని భాగం ప్రారంభ పరిశోధన, హ్యాబిటాట్ మాడ్యూల్ డిజైన్, ఆక్సిజన్ మరియు వాటర్ రీసైక్లింగ్ సిస్టమ్‌లు, స్పేస్ పవర్ జనరేషన్ టెక్నాలజీలు వంటి విభాగాలకు కేటాయించారు. భారత స్పేస్ స్టేషన్ ద్వారా భూమి చుట్టూ స్వతంత్రంగా మానవ యాత్రలు, ప్రయోగాలు, పరిశోధనల సామర్థ్యాన్ని సాధించబోతోంది. ఇది అమెరికా రష్యా, చైనా తర్వాత స్వతంత్ర స్పేస్ స్టేషన్ కలిగిన అరుదైన దేశాల జాబితాలో భారత్‌ను నిలబెట్టనుంది.

# రాజధానికి మీరు సలహాలు ఇవ్వొచ్చు...

విజయవాడ, నవంబర్ 6,

ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించాలని కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో అమరావతిలో ఆగిపోయిన పనులను పునరుద్ధరిస్తోంది. మరోవైపు, పూర్తిస్థాయి రాజధాని నిర్మాణం కోసం అవసరమయ్యే నిధుల సేకరణకు ప్రయత్నాలు చేస్తోంది. వివిధ ఆర్థిక సంస్థల నుంచి రూ. 32,500 కోట్ల నిధులు సేకరించేందుకు సిద్ధం అయింది. ఈ నేపథ్యంలో కేవలం అమరావతి మాత్రమే కాకుండా.. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రణాళికలను రూపొందించడంలో ప్రజలను కూడా భాగస్వాములు కావాలని తాజాగా ప్రభుత్వం పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత 'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంలో మాతో చేరండి అని ప్రజలను ఆహ్వానించింది.'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంపై ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ఓ ప్రకటన చేసింది. అందులో.. ఏపీసీఆర్డీఏ ప్రపంచ స్థాయి రాజధాని ప్రాంతాన్ని నిర్మించేందుకు 'విజన్ 2047'ను రూపొందిస్తోందని తెలిపింది. విజన్ కార్యచరణలో భాగంగా, ప్రజలు, వివిధ భాగస్వాముల నుండి రాజధాని ప్రాంతీయ అభివృద్ధి సంస్థ పరిధి కోసం ఆలోచనలు, సూచనలు, ప్రాధాన్యతలు, అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపింది. సీఆర్డీఏ ప్రాంతం సుమారు 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉందని తెలిపింది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికా ప్రాంతాలలో ఒకటని వెల్లడించింది. ఈ రాజధాని ప్రాంతంలో.. కృష్ణా, ఎన్‌టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాలను ఉన్నాయని వివరించింది. విజయవాడ, గుంటూరు, అమరావతి, మంగళగిరి? తాడేపల్లి లాంటి నగరాలతో పాటు 900కు పైగా గ్రామాలు రాజధాని పరిధిలో ఉన్నాయని పేర్కొంది.ఈ క్రమంలో ప్రజలు వెల్లడించే అభిప్రాయాలు.. ఏపీసీఆర్డీఏ బృహత్ప్రణాళిక (మాస్టర్ ప్లాన్ ), విజన్‌కు తోడ్పడతాయని సీఆర్డీఏ ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ఒక గూగుల్ ఫామ్ తయారు చేసింది. ఈ ఫామ్ నింపి సీఆర్డీఏ ప్రాంతం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రజలను కోరింది. కాగా, ఈ సర్వేలో భాగస్వాములు కావాలనుకునే వారు సీఆర్డీఏ వెబ్‌సైట్ (ఇ-తీటజీ.జీజూ.ఐనీల.తిని)లోకి వెళ్లి లింక్‌పై క్లిక్ చేయడం లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయవచ్చు. గూగుల్ ఫామ్ ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంది. ఇక్కడ అడిగిన ప్రశ్నలకు టిక్ మార్క్ పెట్టి ప్రజలు తమ అభిప్రాయాలు తెలపవచ్చు. అయితే ఆంధ్రప్రదేశ్ వాసులు మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్నవారు.. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా, ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయొచ్చు.

2028 నాటికి చట్టబద్ధత

రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల కార్యాలయాల నిర్మాణం జరుగుతోంది. బ్యాంకింగ్ రంగ సంస్థల కార్యాలయాల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరగనుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ జరుగుతోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతిని చట్టబద్ధత చేయాల్సిన అవసరం ఉంది. సిఆర్డిఏ చెబుతున్నట్టు ఐదు జిల్లాల పరిధిలో దాదాపు తొమ్మిది వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న అమరావతికి పార్లమెంట్ ఆమోదముద్ర తక్షణ అవసరం. గత అనుభవాల దృష్ట్యా ఇది కీలకం కూడా. చట్టబద్ధత కల్పిస్తే.. అమరావతి అనే దానిని కదిలించలేరు కూడా. అయితే 2029 ఎన్నికల నాటికి అమరావతిని ఒక రూపానికి తెచ్చి ప్రజలకు ఓటు అడగాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంటే కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి చట్టబద్ధత కల్పిస్తుందన్నమాట.అమరావతి రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా అమరావతిని నిర్మించి ప్రపంచంలోనే గుర్తింపు తీసుకురావాలన్నది ఆరాటంగా తెలుస్తోంది. అయితే 2014లో అందరి ఆమోదముద్రతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. పనులు కూడా ప్రారంభించారు. కానీ 2019లో అధికారం మారిపోయేసరికి మూడు రాజధానులు అంశం తెరపైకి వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేసింది. దాని పర్యవసానాలు అందరికీ తెలిసిన విషయమే. భూములు ఇచ్చిన రైతులు రోడ్డెక్కారు. వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అయితే వారి ప్రార్థనలు ఫలించి టిడిపి కూటమి వచ్చింది. లేకుంటే వారి పరిస్థితి ఎలా ఉంటుందో కూడా ఊహించలేం. వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి అనేది పూర్తిగా నిర్వీర్యం అయిపోయేది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధాని నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉంది కూటమి ప్రభుత్వం. అదే సమయంలో అమరావతిని కదిలించలేని స్థితిలోకి చేర్చాలని ఒక పట్టుదలతో ఉంది. అయితే అది 2028 లోనే చేయాలన్న తలంపుతో ఉంది. ఎందుకంటే ఆ సమయానికి అమరావతి రాజధాని నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది. అమరావతికి ఒక రూపు తెచ్చి.. పార్లమెంటులో బిల్లు పెట్టాలని చూస్తోంది టిడిపి కూటమి ప్రభుత్వం. అలా ఆ బిల్లును ఆమోదించి.. అమరావతిని శక్తివంతమైన నగరంగా మార్చాలన్నది చంద్రబాబు ప్రణాళిక. తద్వారా ప్రజలకు గట్టి సంకేతాలు పంపించనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా డ్యామేజ్ చేయనున్నారు. అసలు అమరావతి విషయంలో స్టాండ్ ఏంటి అని వైసిపి చెప్పుకోలేని స్థితికి తేనున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఏకపక్ష మద్దతు.. పార్లమెంటులో అమరావతి బిల్లు ప్రవేశ పెడితే ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ఎందుకంటే అమరావతి రాజధానికి అన్ని పార్టీల మద్దతు ఉంది. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఆ పార్టీ జాతీయస్థాయిలో ఏ కూటమితో కూడా లేదు. తెలుగుదేశం, జనసేన ఎన్డీఏ కూటమిలో ఉంది. ఇండియా కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తోంది. వామపక్షాలు సైతం అదే కూటమిలో ఉన్నాయి. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు సైతం అమరావతి రాజధానికి జై కొట్టాయి. దీంతో బిల్లు ప్రవేశపెట్టడమే తరువాయి చాలా సులువుగా ఆమోదముద్ర వస్తుంది. చంద్రబాబులో కూడా అదే ధీమా. ఇప్పుడు గాని చట్టబద్ధత కల్పిస్తే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదు. 2028 నాటికి అమరావతికి ఒక తుది రూపు తెచ్చి.. పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.


# కావలిలో రెండు గ్రూపులు

నెల్లూరు నవంబర్ 6,

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం మారలేదు. పార్టీ నేతలు కట్టుతప్పుతున్నా సరైన చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఈ ప్రభావం రాష్ట్రమంతటా కనపడుతుంది. కావలిలోనూ అక్కడి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి వ్యతిరేకంగా టీడీపీ నేతలు ఏకమయ్యారు. కావలిలో టీడీపీ నేత సుబ్బనాయుడు మృతి చెందడంతో ఈ వైషమ్యాలు ఎక్కువయ్యాయి. మాలేపాటి సుబ్బనాయుడు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ కూడా. అయితే కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి, మాలేపాటి సుబ్బనాయుడుకు మధ్య పడటం లేదు. రెండు గ్రూపులున్నాయి. ఈ నేపథ్యంలో నాయుడు మరణంతో ఆయన వర్గీయులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సభలను ఏర్పాటు చేసి నేరుగా ఆయనపై విమర్శలు చేశారు. మాలేపాటి సుబ్బనాయుడు అంత్యక్రియలకు కూడా కావ్య కృష్ణారెడ్డి హాజరు కాలేదు. నెల్లూరు జిల్లాలో ఇప్పటికే గ్రూపు తగాదాలు ఎక్కువయ్యాయి. మంత్రి నారాయణ కూడా రెండు వర్గాలకు సర్దిచెప్పలేకపోతున్నారు. ఎవరినీ వెనకేసుకు రాకుండా ఎవరివైపు నిలబడకుండా నారాయణ నియోజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య విభేదాలకు చెక్ పెట్టాలని చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలించడం లేదు. కావలిలో రెండు గ్రూపులకు చెక్ పెట్టాలని ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ వివాదానికి చెక్ పెట్టాలంటే స్వయంగా చంద్రబాబు కానీ, లోకేశ్ కాని రంగంలోకి దిగాల్సి ఉంటుంది. కానీ ఇద్దరికీ నేతల మధ్య విభేదాలను పరిష్కరించే తీరిక లేదు. ఈ నెలలో విశాఖలో జరగనున్న పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ పైనే ఇద్దరూ ప్రధానంగా దృష్టిపెట్టారు. ఇటీవల నెల్లూరు అర్బన్ డెవెలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కూడా మాఫియా డాన్ అంటూ జిల్లా నేతపై చేసిన ఆరోపణలను సీరియస్ గా తీసుకున్న అధినాయకత్వం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి అప్పగించింది. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గొట్టిపాటి ప్రసాద్, ప్రభాకర్ చౌదరి మధ్య కూడా ఇంకా ఉప్పు, నిప్పులానే ఉంది. ఇక తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ల మధ్య రగడ కూడా చంద్రబాబు పట్టించుకోలేదు. తాను విదేశాల నుంచి వచ్చి ఇద్దరితో మాట్లాడతానని చెప్పిన చంద్రబాబు ఆ పంచాయతీని క్రమశిక్షణ సంఘానికి అప్పగించి వెళ్లారు. రేపు ఇరువురు నేతలు క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరవుతారు. అయితే గతంలోనూ కొలికపూడి శ్రీనివాసరావు అనేక సార్లు క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరయ్యారని, ఏం జరిగిందని టీడీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద చంద్రబాబు పార్టీ నేతల మధ్య విభేదాలపై దృ?ష్టి పెట్టకపోవడంతో అది అన్ని నియోజకవర్గాలకు అంటుకునేలా ఉందన్న ఆందోళన తెలుగు తమ్ముళ్లలో కనిపిస్తుంది.

# భారతీయులకు కెనడా షాక్

హైదరాబాద్, నవంబర్ 6,



ఉన్నత విద్య కోసం కెనడా వెళ్లాలని కలలు కంటున్న వేలాది మంది భారతీయ విద్యార్థులకు ఇటీవల భారీ షాక్ ఇచ్చింది ఆ దేశం. దరఖాస్తు చేసుకున్న ప్రతి నలుగురిలో దాదాపు ముగ్గురు.. అంటే 74 శాతం మంది విద్యార్థుల స్టడీ పర్మిట్లను కెనడా ఇమ్మిగ్రేషన్ అధికారులు నిరాకరించిన విషయం తెలిసిందే. అయితే రెండేళ్లలోనే రెట్టింపు కంటే ఎక్కువగా తిరస్కరణకు గురి కావడం గమనార్హం. కాగా, కెనడా ఇప్పుడు మరో పిడుగు వేయనున్నట్లు తెలుస్తోంది. సామూహికంగా వీసాలను రద్దు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇలా మాస్ వీసా క్యాన్సిలేషన్ అధికారాల కోసం కెనడా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి అమెరికా సంస్థలతో కలిసి.. ఇమిగ్రేషన్, రెఫ్యూజీ, సిటిజన్‌షిప్ కెనడా, కెనడా బోర్డర్ సర్వీసెస్ ఏజెన్సీ లు.. ఇమిగ్రేషన్ మంత్రిత్వశాఖకు ఇప్పటికే ఓ ప్రజెంటేషన్ ఇచ్చినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు ప్రచురించిందివీసా మోసాలను అరికట్టేందుకు కెనడా ఈ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా భారత్, బంగ్లాదేశ్ నుంచి వీసా మోసాలు పెరుగుతున్నాయన్న అనుమానాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. ఈ మేరకు ఇచ్చిన ప్రెజెంటేషన్‌లో.. మోసపూరిత విజిటింగ్ వీసా దరఖాస్తులను రిజెక్ట్ చేయడం, రద్దు చేయడం కోసం కెనడా సంస్థలు.. అమెరికా భాగస్వామ్యపక్షాలు ఓ వర్కింగ్ గ్రూప్‌గా ఏర్పడినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భారత్, బంగ్లాదేశ్ నుంచి వచ్చే వీసా దరఖాస్తుల విషయంలో కఠినంగా వ్యవహరించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటులోనూ ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఇదే జరిగితే.. మహమ్మారి, యుద్ధాలు వంటి అసాధారణ సందర్భాల్లో లేదా నిర్దిష్ట దేశాల వారి వీసాలను సామూహికంగా రద్దు చేయడానికి ఆ దేశ అధికారులకు అనుమతి వస్తుంది.కెనడా ఇలా చేస్తుందనే వార్తా నివేదికలతో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కెనడా ప్రవేశపెట్టబోతున్నట్లు చెబుతున్న బిల్లుపై దాదాపు 300 స్వచ్ఛంద సంస్థలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి వార్త కథనాలు పేర్కొన్నాయి. ఈ తరహాలో వీసాలను రద్దు చేయడం.. 'సామూహిక బహిష్కరణ కార్యక్రమాన్ని' చేపట్టేందుకు ప్రభుత్వానికి వీలు కల్పిస్తుందని మైగ్రెంట్ రైట్స్ నెట్‌వర్క్ వెల్లడించింది. పెరుగుతున్న పెండింగ్ వీసా దరఖాస్తులను తగ్గించేందుకు ప్రభుత్వం ఇలా చేస్తోందని నిపుణులు అంటున్నారు. కెనడా తీరుపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.భారత్‌ను దృష్టిలో పెట్టుకునే కెనడా ఈ మాస్ వీసా క్యాన్సిలేషన్ల హక్కుల కోసం ప్రయత్నిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతకుముందు భారతీయ విద్యార్థుల పట్ల కూడా కెనడా ఇదే వైఖరి అవలంభించింది. భారత విద్యార్థుల తిరస్కరణ రేటు (74 శాతం).. మిగతా అంతర్జాతీయ విద్యార్థుల సగటుతో (40 శాతం) పోలిస్తే చాలా ఎక్కువ కావడం గమనార్హం.

# నో వర్క్... నో శాలరీస్... వైసీపీ ఎమ్మెల్యేల దారేది

విజయవాడ, నవంబర్ 6,

ఏపీలో శీతాకాలం అసెంబ్లీ సమావేశాలు దగ్గర పడుతున్నాయా? ఈసారి వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వస్తారా? లేకుంటే వేటు ఎదుర్కొంటారా? స్పీకర్ అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలతో ఆ ఎమ్మెల్యేల్లో కలవరం మొదలైందా? స్పీకర్ వ్యాఖ్యలు వెనుక అసలు ఉద్దేశం ఏంటి? ఈసారి అసెంబ్లీకి రాకుండే వేటు ఖాయమా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. వైసీపీ ఎమ్మెల్యేలపై వేటు ఖాయమా? వైసీపీలోని 10 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు రాని వైసీపీ ఎమ్మెల్యేలపై చర్యలకు సిద్దమవుతున్నారు స్పీకర్. రాజ్యాంగబద్ధంగా తీసుకునే చర్యలపై పరిశీలన చేస్తున్నామన్నారు. మాజీ సీఎం జగన్ తప్ప, ఆ పార్టీకి చెందిన మిగతా 10 మంది ఎమ్మెల్యేలు ఏడాదిన్నరగా జీతాలు తీసుకొంటున్నారని వ్యాఖ్యానించారు. ఒక ఉద్యోగి ఆఫీసుకు రాకుంటే సస్పెండ్ చేస్తున్నామని, మరి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుంటే తొలగించవద్దా? అంటూ ప్రశ్నించారు. ఈ లెక్కన వచ్చే సమావేశంలో వైసీపీ ఎమ్మెల్యేలపై స్పీకర్ ఏదో ఒక నిర్ణయం తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అసెంబ్లీకి వెళ్లి లైవ్‌లో కనిపించాలని వైసీపీ ఎమ్మెల్యేలు తహతహలాడుతున్నారు. స్పీకర్ అయ్యన్న వ్యాఖ్యల వెనుక. అలాగని పార్టీ అధినేత నిర్ణయాన్ని ధిక్కరించలేదు. ఈ నేపథ్యంలో జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? అసెంబ్లీకి వెళ్లమని పార్టీ ఎమ్మెల్యేలకు చెబుతారా? వద్దంటారా? ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లాలని భావిస్తున్నట్లు వైసీపీ నుంచి చిన్నపాటి ఫీలర్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారి పరిస్థితి ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్నచందంగా మారింది.స్పీకర్ వ్యాఖ్యల వ్యవహారం వైసీపీలో ముసలం మొదలవ్వడం ఖాయమని అనేవాళ్లు లేకపోలేదు. గెలిచిన ఎమ్మెల్యేలు కనీసం నియోజకవర్గం సమస్యలను చెప్పుకోవడానికి లేకుండా పోయిందని లోలోపల మదన పడుతున్నారు. ఈ లెక్కన స్పీకర్ వ్యాఖ్యలు ఆ పార్టీ నేతల్లో కలకలం రేపుతున్నాయి. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల నాటికి వైసీపీ అధినేత ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. ఎమ్మెల్యేల మాట ఏమోగానీ, అంతిమంగా నిర్ణయం తీసుకోవాల్సింది జగన్ మాత్రమేవాళ్లందరూ శాలరీ తీసుకుంటున్నారువైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా జీతాలు తీసుకోవడంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాని 10 మంది ఎమ్మెల్యేలు ప్రతి నెల జీతాలు తీసుకుంటున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే జీతం తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ విషయంపై రాజ్యాంగ బద్ధంగా చర్యలు తీసుకుంటామని, అసెంబ్లీలో చర్చలు జరిపిస్తానని స్పీకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రతిపక్షంగా మారింది. కానీ పది శాతం సీట్లు రాకపోవడంతో ప్రతిపక్ష నేత హోదా కోసం జగన్ న్యాయపోరాటం చేస్తున్నారు. కానీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు అంగీకరించడం లేదు. దీంతో వైసీపీ అసెంబ్లీ సమావేశాలకు బాయ్‌కాట్ చేస్తోంది. ఈ క్రమంలో 11 మంది ఎమ్మెల్యేలు జగన్ సహా హాజరు కావడం లేదు. జగన్ తన జీతాన్ని తీసుకోవడం లేదని, మిగిలిన 10 మంది తీసుకుంటున్నారని స్పీకర్ మీడియాకు చెప్పారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకుంటామని అయ్యన్నపాత్రుడు హెచ్చరించారు. "రాజ్యాంగ బద్ధంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది పరిశీలిస్తున్నాము" అని స్పష్టం చేశారు. జీతం తీసుకుని డ్యూటీ చేయకపోతే ఉద్యోగులను సస్పెండ్ చేస్తామని, ఉద్యోగం నుంచి తీసేస్తామని ..అటువంటిది ఎమ్మెల్యేలపై ఎందుకు చర్యలు తీసుకోకూడదు?" అని అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. "అసలు కోడికి గుడ్డుకు తేడా తెలియని వైసీపీ వాళ్ల గురించి మాట్లాడటం వేస్ట్" అని అన్నారు. రాష్ట్ర రాజకీయాలు భ్రష్టు పట్టాయని, రాజకీయాలు కాస్ట్‌లీగా మారిపోయాయని కూడా వ్యాఖ్యానించారు. ఈ విషయంపై అసెంబ్లీలో చర్చలు జరగనున్నాయని, ప్రజల సమస్యలపై చర్చించాలంటూ ఎమ్మెల్యేలకు సూచించారు. ఎమ్మెల్యేలు జీతాలు తీసుకోవడంపై అసెంబ్లీలో చర్చించి ఎమ్మెల్యేల జీతాలు ఆపివేయడం లేదా సస్పెన్షన్‌లు విధించడం వంటివి జరగవచ్చు. ఈ మధ్య అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కాకుండా, ప్రజల సమస్యలు చర్చించకపోవడం పట్ల నేతలు కూడా తీవ్ర విమర్శల చేస్తున్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గతంలో కూడాపై తీవ్ర వ్యాఖ్యలు చేసి, మంత్రులు, ఎమ్మెల్యేలపై చురకలు వేసిన సందర్భాలు ఉన్నాయి. ఈసారి జీతాల విషయం కీలకంగా మారింది.

# యూనివర్సిటీలకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్ ను రూపొందించండి

## ఉన్నత విద్యలో పాఠ్యప్రణాళికను ప్రక్షాళనకు చర్యలు తీసుకోండి

**ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్ లోగా పరిశ్రమలతో అనుసంధానించండి**

**కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలి**

**యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో వందశాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు చేపట్టండి**

**ఉన్నత విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశం**



ఉండవల్లి: నవంబర్ 6,

ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పరిపాలనకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్ రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కళాశాలల్లో నాలుగేళ్ల పాటు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు లభించడం లేదు. అమీర్ పేటలో నాలుగు నెలల కోచింగ్ తో విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత విద్య పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్ లోగా పరిశ్రమలతో అనుసంధానానికి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారును ఆదేశించారు. ప్రైవేటు కాలేజీలను కూడా నైపుణ్యం పోర్టల్ తో అనుసంధానం చేసి ప్రాంగణ నియామకాలకు గ్యారంటీ ఇవ్వాలని, కళాశాలల్లో తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలని, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీపైనా సమావేశంలో చర్చించారు. సమర్థ్, ఈ – గవర్నెన్స్ పైనా సమావేశంలో చర్చించారు. యూనివర్సిటీలు, ఐటిఐ, ట్రిపుల్ ఐటీల్లో ప్రాంగణ నియామకాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల వందశాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్ని యూనివర్సిటీల్లో స్టూటెండ్ ఫీడ్ బ్యాక్ మెకానిజం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టండిఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఇంటర్ విద్యపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇంటర్ లో చేపట్టిన సంస్కరణలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. ఇకపై అన్ని గ్రూపులకు వారాంతపు పరీక్షలు నిర్వహించడంతో పాటు ట్రాకింగ్ వ్యవస్థను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వృత్తి విద్య కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులను ట్రాకింగ్ చేయాలి. ప్రైవేటు కాలేజీలకు అనుమతులపై కాలపరిమితి ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపైనా మంత్రి సమీక్షించారు. ఈ ఏడాది 25 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ప్రైవేటు యూనివర్సిటీలపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.మధుమూర్తి, కళాశాల విద్యాశాఖ డైరక్టర్ నారాయణ భరత్ గుప్త తదితరులు పాల్గొన్నారు. ×××

# రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాల ద్వారా 78వేలమందికి ఉద్యోగాలు

## ఇండస్ట్రీ కనెక్ట్ తో ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

## స్కిల్ డెవలప్ మెంట్ పై మంత్రి నారా లోకేష్ సమీక్ష

అమరావతి: నవంబర్ 6,

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 406 జాబ్ మేళాల ద్వారా 78వేలమంది యువతకు ఉద్యోగాలు లభించినట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై మంత్రి నారా లోకేష్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... జాబ్ మేళాల్లో మరిన్ని సంస్థలను భాగస్వాములను చేసి యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించేలా చూడాలని అన్నారు. గ్లోబల్ మార్కెట్లో డిమాండ్ కు అనుగుణంగా డిజిటల్, ఎఐ సాంకేతికతలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. అధునాతన సాంకేతికతలపై ప్రపంచస్థాయి సంస్థలతో భాగస్వామ్యం కోసం కేంద్రప్రభుత్వ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా వస్తున్న పరిశ్రమలు, వాటి అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా ఐటిఐ, పాలిటెక్నిక్ ల కరిక్యులమ్ లో మార్పులపై దృష్టిసారించాలన్నారు. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్ మెంట్ అధికారులు మాట్లాడుతూ... రాష్ట్రంలో పాలిటెక్నిక్ చదివిన వారిలో 94.6, ఐటిఐలలో 98శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. యువతకు బ్లూకాలర్ ఉద్యోగావకాశాల కోసం 30 ఇండస్ట్రీ ఎలైడ్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. 12 మోడల్ కెరీర్ సెంటర్ల ద్వారా 1,22,575 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. విదేశీ ఉద్యోగావకాశాలను పెంచేందుకు రాష్ట్రంలో జర్మన్, ఇటాలియన్, జపనీస్, కొరియన్ భాషల్లో శిక్షణ కోసం ఇఫ్లూతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ఓంక్యాప్ ద్వారా 1300మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 5 క్లస్టర్ల పరిధిలోని



16 సెక్టార్లలో 273 పారిశ్రామిక సంస్థలతో ఐటిఐ, పాలిటెక్నిక్ లను అనుసంధానం చేసినట్లు చెప్పారు. ల్యాబ్ స్పాన్సర్ షిప్ కోసం 17పరిశ్రమలు ముందుకు వచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 16 ఇండస్ట్రియల్ క్లస్టర్ల పరిధిలో 16 పెద్ద సంస్థలను గుర్తించి పాలిటెక్నిక్, ఐటిఐలతో అనుసంధానించాలని అన్నారు. రాష్ట్రస్థాయి న్యాక్ సెంటర్ ను మంగళగిరిలో ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై ఐటిఐలలో 30, పాలిటెక్నిక్ కళాశాలలో 23 యాడ్ ఆన్ కోర్సులను ప్రవేశపెట్టామని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఐటిఐ, పాలిటెక్నిక్ లకు విద్యార్థులకు సంబంధించి 95శాతం అపార్ ఐడి అథెంటికేషన్ పూర్తయినట్లు చెప్పారు. యువతకు అత్యంత ఉపయుక్తంగా తీర్చిదిద్దిన నైపుణ్యం పోర్టల్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, ఓంక్యాప్ అడ్వైజర్ సీతా శర్మ, సీడ్యాప్ సిఈఓ నారాయణ స్వామి పాల్గొన్నారు.

# తలసరి ఆదాయం 11.5 లక్షలా

హైదరాబాద్, నవంబర్ 6, (

దేశంలో స్వచ్ఛతకు, చదువులకు, ఆర్థిక స్థితిగతులకు ఆయా శాఖలు ర్యాంకులు ఇస్తుంటాయి. తాజాగా 2024?25 ఆర్థిక సర్వే ఆధారంగా దేశంలోని జిల్లాలకు ర్యాంకులు ప్రకటించింది. ఇందులో తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా దేశంలోనే అత్యంత సంపన్న జిల్లాగా అగ్రస్థానంలో నిలిచింది. ఈ జిల్లా తలసరి సామాన్య ఆదాయం సుమారు 11.46 లక్షలు.రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ అనే మెట్రో నగరంలో భాగంగా ఉంది. ప్రధానంగా ఐటీ రంగం, బయోటెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ పరిశ్రమల విస్తారమైన ప్రాథమిక కార్యకలాపాలు ఈ పెరుగుదలకు ముఖ్య కారణాలు. అపరిమితమైన రవాణా కనెక్టివిటీ, ఆధునిక సాంకేతిక పార్కులు, మలుపు తిరుగుతున్న వ్యాపార వాతావరణం ప్రాంత ఆర్థికాభివృద్ధిని భారీగా పెంచాయి.ద్వితీయ స్థానం హర్యానా రాష్ట్రంలోని గురుగ్రామ్‌కు (రూ.9.05 లక్షలు), మూడోది బెంగళూరు అర్బన్ (రూ.8.93 లక్షలు), తర్వాత ఉత్తరప్రదేశ్‌లో గౌతమ్ బుద్ధనగర్ (నోయిడా), హిమాచల్ ప్రదేశ్‌లో సోలాన్, గోవా, సిక్కిం, కర్ణాటకలో దక్షిణ కన్నడ, మహారాష్ట్ర ముంబై, గుజరాత్ అహ్మదాబాద్ తదితర ప్రాంతాలు ఉన్నాయి. ఈ జాబితాలోని ప్రాంతాలు ఐటీ, పరిశ్రమలు, పారిస్‌కార్లు, పర్యాటకం, ఆర్థిక కార్యకలాపాలతో దేశ ఆర్థిక శక్తికి పెరుగుదల తేవడానికి తోడ్పడుతున్నాయి.రంగారెడ్డి జిల్లాలోని ఆర్థిక ప్రగతి మెట్రో జనాభా ప్రభావం, నగర, పట్టణాల విస్తీర్ణానికి సంబంధించినది. దీనివల్ల స్థానిక స్థాయిలో ఉద్యోగాలు పెరిగి, పెట్టుబడులు పుంజుకోవడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థలో విజయవంతమైన కేంద్రంగా అధిక పాత్ర పోషిస్తోంది. గురుగ్రామ్, బెంగళూరు అర్బన్, నోయిడా తదితర పట్టణాలు కూడా ఐటీ కారిడార్లు ఉన్న నగరాలే. ఆర్థిక ప్రగతిలో ఐటీ రంగం కీలక పాత్ర పోషిస్తోంది.ఈ విజయం స్థానిక ప్రభుత్వాలు, దేశ ఆర్థిక విధానంలో స్థానిక సామర్థ్యాన్ని గుర్తించి, మరింత అభివృద్ధి సాధించేలా ప్రణాళికలు చేయడానికి ప్రేరణ కల్పిస్తోంది. రంగారెడ్డికి ఇలాంటి ఆర్థిక స్థానాన్ని మరింత పెంచుకునే అవకాశాలు ఉంటాయి.

=======================

# తమిళ సినిమాల్లో రోజా బిజీ

చెన్నై, నవంబర్ 6,

మాజీ మంత్రి రోజా 12 ఏళ్ల తర్వాత సినిమాల్లోకి రీ-ఎంట్రీ ఇస్తున్నారు. తమిళ సినిమా 'లెనిన్ పాండియన్'లో 'సంతానం' పాత్రలో నటిస్తున్నారు. రోజాకు ప్రభుదేవా, ఖుష్బూ శుభాకాంక్షలు తెలిపారు. 'లెనిన్ పాండియన్' ఒక ఫ్యామిలీ డ్రామా-ఎమోషనల్ స్టోరీగా రూపొందుతోంది. డైరెక్టర్ బాలచంద్రన్ తమిళ సినిమాల్లో 'విజయ్ సేతుపతి', 'అజిత్' చిత్రాలకు సహాయక డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు రోజా పాత్ర 'సంతానం' ఒక బలమైన మహిళా క్యారెక్టర్, కుటుంబ సంక్షోభాల్లో కీలక పాత్ర పోషిస్తున్నట్లుగా వీడియో బట్టి అర్థం చేసుకోవచ్చు. నగరి నుంచి రెండు సార్లు గెలిచిన రోజా.. కొంత కాలం మంత్రిగా చేశారు. గత ఎన్నికల్లో ఓడిపోవడంతో ఆమె తన పాత రంగంపై దృష్టి పెట్టారు. మెల్లగా టీవీషోలు.. సినిమాల వైపు వెళ్తున్నారు.



'జీ తెలుగు సూపర్ సీరియల్ చాంపియన్‌షిప్ సీజన్ 4' అనే రియాలిటీ షోలో జడ్జ్‌గా వ్యవహరించారు. తమిళంలోనూ కొన్ని టీవీ షోలు చేశారు. రోజా 90లో సూపర్ గ్లామర్ హీరోయిన్ గా పేరు తెచ్చుకున్నారు. తమిళంలోనూ ఆమెకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమె భర్త సెల్వమణి కూడా ప్రముఖ దర్శకుడే. ఏపీలో కన్నాతమిళంలో అయితే మంచిదని అక్కడే రీఎంట్రీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా పేరు తె?చ్చుకున్న రోజా ఇటీవలికాలంలో పెద్దగా స్పందించడం లేదు. ఆమె సైలెంట్ అయ్యారన్న ప్రచారం జరుగుతోంది. అయితే అడపాదడపా ఆమె నగరిలో కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలతో ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపించింది. సప్టెంబర్ లోనే దీనిపై నివేదిక వచ్చింది. కానీ ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వానికి టార్గెట్ కాకూడదన్న ఉద్దేశంతో ఆమె సినిమాల్లో నటిస్తున్నారని.. మళ్లీ ఎన్నికల సమయంలోతనదైన ఫైర్ బ్రాండ్ పాలిటిక్స్ చేస్తారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

===============

# ఒంగోలు వద్ద మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికిన పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఒంగోలుటంగుటూరు టోల్ గేట్ వద్ద మంత్రి నారా లోకేష్ కు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కందుకూరు నియోజకవర్గం తెట్టు వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చారు. భారీ గజమాలతో మంత్రి లోకేష్ కు ఘనస్వాగతం పలికారు. పార్టీ జెండాలు, పుష్పగుచ్ఛాలు, జై తెలుగుదేశం నినాదాలతో మంత్రి లోకేష్ కు స్వాగతం లభించింది.మంత్రి లోకేష్ ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి, ఫోటోలు దిగుతూ ముందుకు సాగారు. టంగుటూరు టోల్ గేట్ వద్ద మంత్రి నారా లోకేష్ కు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

# డిసైడింగ్ ఫ్యాక్టర్ సెటిలర్సే

హైదరాబాద్, నవంబర్ 6,

తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర రాజకీయ పరిస్థితులు నడుస్తున్నాయి. ఎవరికి ఎవరు మిత్రుడో.. ఎవరు శత్రువో తెలియడం లేదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విరుద్ధ ప్రభుత్వాలు ఉన్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఏపీలో టీడీపీ కూటమి పాలన సాగిస్తోంది. టిడిపి కూటమిలో బిజెపి ఉంది. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ లో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఎన్డీఏ తో పాటు బిజెపికి బద్ధ శత్రువు కాంగ్రెస్. ఈ లెక్కన రెండు ప్రభుత్వాలు రాజకీయంగా విరుద్ధంగా ఏర్పడినవి. మరోవైపు ప్రతిపక్షాలు సైతం భిన్న స్థితిలో ఉన్నాయి. ఏపీలో ప్రధాన ప్రతిపక్ష హోదా రాకపోయినా.. ప్రతిపక్ష పార్టీల్లో అతిపెద్దది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణలో ఉన్న కేసీఆర్ పార్టీతో వైసీపీకి మైత్రి ఉంది. ఇటువంటి సందిగ్ధ రాజకీయ పరిస్థితుల్లో తెలంగాణలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగుతోంది.తెలంగాణలో జరుగుతున్న ఈ ఉప ఎన్నికల్లో.. కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ అన్నట్టు పరిస్థితి ఉంది. మరో బలమైన ప్రాంతీయ పార్టీగా ఉన్న ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది. దీంతో టీడీపీతో పాటు జనసేన పరిస్థితి ఏంటి అన్నది తెలియడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ ఇప్పటికే బీఆర్ఎస్ కు మద్దతు గా నిలవడమే కాదు ప్రచారం కూడా చేస్తోంది. ఎందుకంటే 2014 రాష్ట్ర విభజన నాటి నుంచి కెసిఆర్ తో స్నేహం కొనసాగిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఈ ఇద్దరూ క్లిష్ట పరిస్థితుల్లోనే ఉన్నారు. అందుకే ఒకరికొకరు సహకరించుకోవడమే తప్ప మరో పరిస్థితి ఉండదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ రెడ్డిముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు. 2023 ఎన్నికల్లో సైతం తెలుగుదేశం సైలెంట్ కావడంతోనే కాంగ్రెస్ గెలిచిందన్న ఒక వాదన ఉంది. ఎందుకంటే అప్పుడు చంద్రబాబు జైల్లో ఉన్నారు. బిజెపితో మైత్రి కుదరలేదు. అటు బిజెపి సైతం టిడిపి సహకారం కోరలేదు. తెలుగుదేశం పార్టీ తటస్థ వైఖరి అనుసరించింది. చంద్రబాబు పట్ల రేవంత్ చూపే అభిమానం.. ఆ పై రేవంత్ తెలంగాణ సీఎం అవుతాడని భావించిన టిడిపి శ్రేణులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు విశ్లేషణలు వచ్చాయి. అందుకు తగ్గట్టుగానే రేవంత్ విజయం సాధించిన తరువాత కూడా చంద్రబాబు పట్ల తన అభిమానాన్ని చాటుకుంటూ వచ్చారు. రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సయోధ్య కొనసాగుతూనే.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో మాత్రం ఎవరికి వారు పట్టుపడుతూ వచ్చారు. ఈ తరుణంలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరుగుతుండడంతో టిడిపి మద్దతు ఎవరికీ అనే వాదన వినిపిస్తోంది.జూబ్లీహిల్స్ లో సెటిలర్స్ అధికం. ఆపై కమ్మ సామాజిక వర్గ ప్రాబల్యం ఉంటుంది. అదే సమయంలో ఏపీకి చెందిన రెడ్డి సామాజిక వర్గం సైతం ఉంది. ఎప్పటికీ వైసీపీ స్టాండ్ అదే. తెలంగాణలో బిఆర్ఎస్ గెలిస్తే.. ఆ పార్టీకి జవసత్వాలు వస్తాయి. అది ఏపీ పై కూడా ప్రభావం చూపుతుంది. అందుకే వైసిపి కెసిఆర్ పార్టీకి మద్దతు తెలుపుతోంది. సహజంగానే తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన వైసీపీని వ్యతిరేకిస్తాయి. జూబ్లీహిల్స్ లో ఉన్న సెటిలర్స్ టిడిపి తో పాటు జనసేన ను అభిమానిస్తే వారంతా కాంగ్రెస్ వైపు టర్న్ అవుతారు. వైసీపీని అభిమానించిన వారు కెసిఆర్ పార్టీ వైపు వెళ్తారు. సో ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఏపీ పార్టీలే కీలకం అన్నమాట.

# మెట్రో ప్లాట్ ఫాంల వద్ద స్టీల్ గ్రిల్స్

హైదరాబాద్, నవంబర్ 6,

హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో ప్లాట్‌ఫామ్‌ల వద్ద స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. మెట్రో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదట కొన్ని ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేసి.. ఆ తర్వాత క్రమంగా అన్ని స్టేషన్లకు విస్తరించాలని చూస్తోంది. రానున్న రెండున్నర ఏళ్లలో హైదరాబాద్‌లోని అన్ని మెట్రో స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్ అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.ప్రయాణికులకు భద్రత కోసం హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్.. అనేక చర్యలు చేపడుతోంది. నిత్యం ఆఫీసులు,



స్కూళ్లు, కాలేజీలు, ఇతర పనుల కోసం మెట్రోలో ప్రయాణించేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే రద్దీ సమయాల్లో మెట్రో స్టేషన్లు.. ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. నిత్యం మెట్రో రైళ్లలో లక్షలాది మంది ప్రయాణిస్తున్నారు. దీంతో కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండా స్టేషన్లు, ప్లాట్‌ఫామ్‌లు నిండిపోతున్నాయి. దీంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు చూస్తున్నారుఇక మెట్రో రైలు వచ్చే సమయంలో ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్న ప్రయాణికుల మధ్య తోపులాటలు చోటు చేసుకుంటుండటంతో.. వారు రైలు పట్టాలపై పడే ప్రమాదం ఉంది. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మెట్రో అధికారులు ముందుగానే అలర్ట్ అవుతున్నారు. మెట్రో ప్లాట్‌ఫామ్‌లపై స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మెట్రో రైలు డోర్ల వద్ద కాకుండా కోచ్‌ల పొడవునా.. ప్లాట్‌ఫామ్‌పై ఈ ఉక్కు కంచెను ఏర్పాటు చేయనున్నారు.మొదట కొన్ని స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్‌ను ఏర్పాటు చేసి.. అవి ఏ రకంగా పనిచేస్తున్నాయో చూసి.. ఆ తర్వాత క్రమంగా మిగిలిన స్టేషన్లకు విస్తరించాలని భావిస్తున్నారు. వచ్చే రెండున్నర సంవత్సరాల్లో నగరవ్యాప్తంగా అన్ని స్టేషన్లలోనూ ఈ స్టీల్ గ్రిల్స్ తీసుకురావాలని యోచిస్తున్నారు. అయితే ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం పట్ల ప్రయాణికులు, నెటిజన్ల నుంచి భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. మెట్రో రైలు వద్ద గ్రిల్స్ ఏర్పాటు చేయడం వల్ల.. తోపులాటలు జరిగినా ప్రయాణికులు పట్టాలపై పడి ప్రాణాలు కోల్పోవడం, గాయాల పాలు కాకుండా ఉంటుందని కొందరు పేర్కొంటున్నారు.ఇలా చేయడం వల్ల చాలా ప్రమాదాలను ముందుగానే నివారించవచ్చని చెబుతున్నారు. అయితే ఇవి ఇప్పటికే ఏర్పాటు చేయాల్సిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయినప్పటికీ మొత్తమే ఏర్పాటు చేయకపోవడం కన్నా ఆలస్యంగానైనా ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషం అంటూ చెబుతున్నారు.కానీ కొందరు మాత్రం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇలా స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం వల్ల.. మెట్రో రైలు, గ్రిల్స్ మధ్య ప్రయాణికులు ఇరుక్కుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మెట్రో రైలు ప్లా?ట్‌ఫామ్‌పైకి రాగానే అందులోకి ఎక్కేందుకు ఒకేసారి ప్రయాణికులు అంతా ఎగబడితే తోపులాట జరుగుతుందని పేర్కొంటున్నారు. ఇక రైలు ఎక్కి, దిగే ప్రయాణికులకు ఈ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేయడం వల్ల కొత్త సమస్యలు తలెత్తుతాయని చెబుతున్నారు.ఇప్పటికే మెట్రో రైలు డోర్ల వద్ద తోపులాటలు జరుగుతున్నాయని.. ఇక ఆ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేస్తే.. ఆ సమస్య మరింత తీవ్రం అవుతుందని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ముందుగా కొన్ని స్టేషన్లలో ఈ స్టీల్ గ్రిల్స్‌ను ఏర్పాటు చేస్తే.. ప్రయాణికుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూసి.. మిగిలిన స్టేషన్లలో ఏర్పాటు చేయాలా వద్దా అనేది చూడాలని ప్రయాణికులు సూచిస్తున్నారు.

# జాతీయ రహదారి విస్తరణకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, నవంబర్ 6,

హైదరాబాద్, విజయవాడ మధ్య ఉన్న జాతీయ రహదారిలో ప్రయాణించేవారికి శుభవార్త. త్వరలోనే వీరికి ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్–విజయవాడల మధ్య ఉన్న 65వ జాతీయ రహదారి విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ జాతీయ రహదారిలో 40వ కిలోమీటరు నుంచి 269వ కిలోమీటరు వరకు మొత్తం 229 కిలోమీటర్ల పొడవున రహదారిని 4 లేన్ల నుంచి 6 లేన్లకు విస్తరించనున్నారు. ఈ నేషనల్ హైవే విస్తరణ పనులకు అవసరమైన భూసేకరణ కోసం కేంద్ర రహదారి, రవాణాశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ భూసేకరణ నోటిఫికేషన్ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని పలు జిల్లాల్లో భూసేకరణ బాధ్యతలను పలువురు అధికారులకు అప్పగించారు. తెలంగాణ పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలంలో 9 గ్రామాల్లో భూసేకరణ చేయనున్నారు. నల్గొండ జిల్లాలోని చిట్యాలలో 5 గ్రామాలు, నార్కెట్‌పల్లిలో 5 గ్రామాలు, కట్టంగూర్‌లో 4, నకిరేకల్‌లో 2 గ్రామాలు, కేతేపల్లిలో 4 గ్రామాల్లో భూసేకరణ బాధ్యతలను అక్కడి ఆర్డీఓలకు అప్పగించారు. సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట మండలంలో 4 గ్రామాలు, చివ్వెంలలో 6 గ్రామాలు, కోదాడ మండలంలో 4 గ్రామాలు, మునగాల మండలంలోని 5 గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ పరిధిలో భూసేకరణ పనులను జాయింట్ కలెక్టర్లకు అప్పగించారు.

# లోకల్ బాడీ ఎన్నికలు

# ఇద్దరు నిబంధన రద్దుకు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్, నవంబర్ 6,

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉన్న 'ఇద్దరు పిల్లల' నిబంధనను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు కూడా ఇకపై స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వేచ్ఛగా పోటీ చేసే అవకాశం లభించింది. మరోవైపు.. పదవీకాలం ముగిసిన స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంపై హైకోర్టు ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి ఉన్న 'ఇద్దరు పిల్లల' నిబంధనను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఆయన సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నేడు అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుంది, దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు మార్గం సుగమం అవుతుంది.భారతదేశంలో కుటుంబ నియంత్రణ చర్యలను ప్రోత్సహించే ఉద్దేశంతో.. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు స్థానిక సంస్థలు (గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ), పురపాలక సంఘాల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా పేర్కొంటూ ఉమ్మడి రాష్ట్రంలో 1994లో ఒక చట్టాన్ని తీసుకొచ్చారు. ఈ నిబంధన 1995 మే 31 నుంచి అమలులోకి వచ్చింది. ఈ నిబంధనను ఎత్తివేయాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఈ మేరకు పంచాయతీరాజ్ చట్టం 2018, పురపాలక చట్టం 2019లను సవరిస్తూ ఆర్డినెన్స్ జారీకి గత నెల 23న జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీర్మానించింది.ఈ నిబంధన కారణంగా గత కొన్ని దశాబ్దాలుగా అనేకమంది రాజకీయంగా చురుకైన వ్యక్తులు స్థానిక ప్రజాప్రతినిధులుగా మారే అవకాశాన్ని కోల్పోయారు. ముఖ్యంగా, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం, సమర్థ నాయకత్వానికి ఈ నిబంధన ఆటంకంగా ఉందని భావించిన ప్రభుత్వం.. ఈ ఎన్నికలలో పౌరులందరికీ సమాన అవకాశం కల్పించే ఉద్దేశంతో సవరణ చేపట్టింది.మంత్రిమండలి తీర్మానం తర్వాత.. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్‌ను అదే నెల 24న



గవర్నర్ ఆమోదానికి పంపింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అంశంపై న్యాయసలహా తీసుకున్న తరువాత.. తాజాగా దీనికి ఆమోదముద్ర వేశారు. దీని ద్వారా స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, నగరపాలక, పురపాలక ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు కూడా ఇకపై స్వేచ్ఛగా పోటీ చేయడానికి అవకాశం ఏర్పడింది.

ఇక పదవీకాలం ముగిసిన స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంపై హైకోర్టు సోమవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించింది. మంచిర్యాల జిల్లాకు చెందిన ఆర్.సురేందర్ దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని అధికరణ 243(ఇ) ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, ఎన్నికల సంఘం ప్రభుత్వ నిర్ణయం కోసం ఎందుకు ఎదురుచూస్తోందని ప్రశ్నించింది.పంచాయతీ పాలకవర్గాల గడువు గత ఏడాది జనవరిలోనే ముగిసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రద్దు చేసిన నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే త్వరలో నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబరు 24కు

# ఈ రోడ్డు బాగుపడేది? ఎప్పుడూ

హైదరాబాద్, నవంబర్ 6,

రాష్ట్రంలోనే అత్యంత ప్రమాదకర రోడ్డు మార్గాల్లో అదొకటి.. బాగా రద్దీగా ఉండే రూట్లలో ఇదొకటి. నిత్యం చీమల బారులా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అడుగుకో గుంత.. వాహనం అదుపుతప్పితే ప్రాణం పోయినట్లే. నేతలు హామీలు ఇచ్చినా.. ప్రభుత్వాలు మారినా ఈ రోడ్డు రూపు మాత్రం మారడం లేదు. చేవెళ్ల బస్సు ప్రమాదం నేపథ్యంలో మరోసారి వార్తల్లోకెక్కింది.బీజాపూర్ – హైదరాబాద్ జాతీయ రహదారి మొత్తం మూలమలుపులు, ఇరుకైన రోడ్లు ప్రస్తుతం ప్రయాణికులకు వెన్నులో వణుకు పుట్టిస్తున్నది. ఉదయం, రాత్రి వేళలో ఈ రహదారి గుండా ప్రయాణాలు ప్రమాదాలకు పిలుపులుగా మారాయి. రయ్.. రయ్ అంటూ దూసుకుపోతున్న డంపర్లు, టిప్పర్లు, లారీల మోతకు ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా రాకపోకలు సాగించడంతోపాటు పరిమితికి మించి తమ వాహనాల్లో టన్నుల కొద్ది లోడుతో రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఈ రహదారంతా అడుక్కో గుంత మాదిరిగా ప్రమాదకరంగా మారింది. గత మూడు రోజుల క్రితం చేవెళ్ల సమీపం మిర్జాగూడ వద్ద రోడ్డుపైన గుంతను తప్పించబోయి అతివేగంతో కంకర టిప్పర్.. ఆర్టీసీని బస్సును ఢీ కొట్టిన ఘటనలో 19 ముందు ప్రయాణికులు మృతి చెందిన ఘటన అందరిని కలిచి వేస్తుంది. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం రోడ్డువిస్తరణ పనులు జాప్యం.. ప్రజాప్రతినిధుల అలసత్వం... అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.గత 10 ఏళ్ల నుంచి బీజాపూర్ –హైదరాబాద్ రోడ్డు విస్తరణ మీదనే చేవెళ్ల రాజకీయం నడుస్తూ వస్తుంది. కర్ణాటక రాష్ట్రంలోని పలు ముఖ్యమైన జిల్లాలు, వికారాబాద్ నారాయణపేట జిల్లాల కు కొడంగల్, తాండూరు, పరిగి చేవెళ్ల నియోజకవర్గం మీదుగా వెళ్లే రహదారి ప్రధాన రోడ్డు కావడం గమనార్హం. వివిధ ప్రాంతాల ప్రజలంతా రాష్ట్ర రాజధానికి రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈ రహదారి ప్రతినిత్యం చీమలదండులా వాహనాల బారులు కనిపిస్తూ ఉంటాయి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన రోడ్డు విస్తరణ కాకపోవడంతో ప్రతినిత్యం ప్రమాదాలు చోటుచేసుకుని వందలాది ప్రాణాలు పోవడంతో పాటు పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.అప్పా జంక్షన్ నుంచి మొయినాబాద్, చేవెళ్ల, మన్నెగూడ, వికారాబాద్ వరకు రహదారి అస్తవ్యస్తంగా మారింది. గుంతలకు తాత్కాలిక మరమ్మతులు చేసినా ఇటీవల కురిసిన వర్షాలకు బీటీరోడ్డు తేలి అధ్వానంగా మారింది. ప్రతినిత్యం ఈ రహదారి నుంచి రైతులు పండించిన పంటలు, కూరగాయలు, పూలు, పండ్లు, తాండూరు నుంచి సిమెంట్ ట్యాంకర్లు, బండలు, పెద్దేముల్ నుంచి సుద్ద, వికారాబాద్, మర్పల్లి, మోమిన్ పేట్, నవాబ్ పేట్ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో ఎర్రమట్టి లారీలు రోజు రాకపోకలు సాగిస్తుంటాయి.పరిమితికి మించి సరుకు రవాణా చేసినా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. తెలిసిన కూడా మామూళ్ల మత్తులో రవాణా శాఖ అధికారులు తూతూమంత్రంగానే తనిఖీలు నిర్వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు ఫోర్ లైన్ల రహదారి కోసం ఐదేళ్ల క్రితమే రూ.925 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే అయితే రోడ్డుకి ఇరువైపులా మర్రిచెట్ల తొలగింపు విషయంపై కొందరు పర్యావరణవేత్తలు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు దాఖలు చేయడంతో పనులకు బ్రేక్ పడింది. గతంలో మంత్రులుగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, మాజీఎంపీ రంజిత్ రెడ్డి, ప్రస్తుత ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై ఉమ్మడి రంగారెడ్డి ప్రజలు ప్రస్తుతం గుర్రుగా ఉన్నారు. రోడ్డు విస్తరణ విషయంలో ప్రత్యేకశ్రద్ధ చూపడంలో విఫలం కావడంతోనే రోడ్డు ప్రమాదాలను బారిన పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నాలుగు రోజుల నుంచి చేవెళ్ల, వికారాబాద్ నియోజకవర్గ ప్రజలంతా రోడ్డు విస్తరణ చేపట్టాలంటూ ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ website : www.scr.indianrailways.gov.in

**e-Tender Notice No. DRM/Works BZA/35/2025 Dt.04.11.2025** PUB/1388

భారత రాష్ట్రపతి గారి తరఫున, సంతకం చేసిన అధికారి క్రింది పనుల కోసం ఇ-టెండర్లు కోరుచున్నారు. టెండర్లు ప్రతీ పనికి సూచించిన తేదీ వరకు మధ్యాహ్నం 3-00 గంటలలోపు సమర్పించవలెను.

క్రమ సంఖ్య: 01 టెండర్ నం.: E-33-Central-BZA-2025 పని పేరు: BZA డివిజన్ - BZA-GDR సెక్షన్: BPP స్టేషన్‌లో COP షెల్టర్ల నిర్మాణం PF-1: 165x10 మీటర్లు, PF-2 & 3: 180x15 మీటర్లు, PF-4 & 5: 260x15 మీటర్లు (SSE/Works/BPP విభాగంలో, ADEN/BPP ఉపవిభాగం పరిధిలో, DEN/Central/BZA నియంత్రణలో). టెండర్ విలువ : రూ.6,73,11,835/- డిపాజిట్ (E.M.D.) : రూ.4,86,600/- పని పూర్తయ్యే గడువు: 12 నెలలు (పన్నెండు నెలలు) టెండర్ ముగింపు తేదీ: 25.11.2025

క్రమ సంఖ్య: 02 టెండర్ నం.: E-43-East-BZA-2025 పని పేరు: SW-I: OBHS కోచ్ క్లీనింగ్ మరియు వాటరింగ్ సిబ్బందికి వసతి సదుపాయాలు కల్పించడం, వీటిలో టాయిలెట్ సదుపాయాలు, లినెన్ స్టోరేజ్ రూమ్‌లు మరియు కెమికల్ స్టోరేజ్ రూమ్‌లు (PF/BZA వద్ద) చేర్చబడ్డాయి.SW-II: ELS/BZA - ఎలక్ట్రిక్ లోకో షెడ్, విజయవాడ వద్ద అగ్ని మాపక వ్యవస్థ (Fire Fighting System) యొక్క డిజైన్, సరఫరా, ఎరెక్షన్, టెస్టింగ్ మరియు కమిషనింగ్ పనులు. సివిల్ భాగం: ELS విజయవాడ వద్ద అగ్ని మాపక వ్యవస్థ కోసం 1.50 లక్షల లీటర్ల సామర్థ్యం గల GLR నీటి ట్యాంక్ నిర్మాణం. టెండర్ విలువ : రూ.2,33,84,138/- డిపాజిట్ (E.M.D.) : రూ.2,66,900/- పని పూర్తయ్యే గడువు: 09 నెలలు (తొమ్మిది నెలలు) టెండర్ ముగింపు తేదీ: 25.11.2025

క్రమ సంఖ్య: 03 టెండర్ నం.: E-42-North-BZA-2025 పని పేరు: TUNI - ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదల, సర్క్యులేటింగ్ ఏరియా మరియు పార్కింగ్ సదుపాయాల అభివృద్ధి, కొత్త బుకింగ్ కార్యాలయం, విశ్రాంతి గదులు (Retiring Rooms), మాడ్యులర్ టాయిలెట్లు మరియు ప్రీమియం వెయిటింగ్ హాల్ నిర్మాణం (PF నం.2 వద్ద, TUNI స్టేషన్‌లో). ఈ పని Sr.DEN/North/BZA పరిధిలో, అమృత్ భారత్ స్టేషన్ పథకం (Umbrella Work Project) కింద జరుగుతుంది. Project ID: 11.06.53.24.3.55.072 of 2024-25 టెండర్ విలువ : రూ.13,26,97,903/- డిపాజిట్ (E.M.D.) : రూ.8,13,500/- పని పూర్తయ్యే గడువు: 12 నెలలు (పన్నెండు నెలలు) టెండర్ ముగింపు తేదీ: 26.11.2025

క్రమ సంఖ్య: 04 టెండర్ నం.: E-44-North-BZA-2025 పని పేరు: NDD - ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదల, PF నం. 2 మరియు 3 వద్ద COP షెల్టర్ల ఏర్పాటు, అలాగే PF నం. 2 & 3 వద్ద టాయిలెట్ల పునరుద్ధరణ మరియు దివ్యాంగజన్ (Divyangjan) సదుపాయాల ఏర్పాట్లు. ఈ పని Umbrella Work Project ID: 11.06.53.24.3.55.032 of 2024-25 కింద ఉంది. టెండర్ విలువ : రూ. 7,48,68,584/- డిపాజిట్ (E.M.D.) : రూ.5,24,400/- పని పూర్తయ్యే గడువు: 12 నెలలు (పన్నెండు నెలలు) టెండర్ ముగింపు తేదీ: 26.11.2025

క్రమ సంఖ్య: 05 టెండర్ నం.: E-45-North-BZA-2025 పని పేరు: BZA - VSKP విభాగం:- TUNI (ప్లాట్‌ఫాం నం.2), YLM (ప్లాట్‌ఫాం నం.2) మరియు AKP (ప్లాట్‌ఫాం నం.1) స్టేషన్లలో IRS రకం COP షెల్టర్ల నిర్మాణ పని, SSE/Works/TUNI సెక్షన్‌లో, ADEN/TUNI సబ్-డివిజన్ పరిధిలో. (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06.53.24.3.55.037 of 2024-25)టెండర్ విలువ : రూ.8,68,14,041/- EMD : రూ.5,84,100/- పని పూర్తయ్యే కాలం: 12 నెలలు (పన్నెండు నెలలు) టెండర్ మూసివేత తేదీ: 26.11.2025

క్రమ సంఖ్య: 06 టెండర్ నం.: E-43-North-BZA-2025 పని పేరు: AKP స్టేషన్‌లో మాడ్యులర్ టాయిలెట్లు మరియు ప్రీమియం వెటింగ్ హాల్ ఏర్పాటు, ప్లాట్‌ఫాం ఉపరితల మెరుగుదల, కొత్త బుకింగ్ ఆఫీస్ మరియు రిటైరింగ్ రూమ్స్ నిర్మాణం (BZA వైపు ఉన్న PF నం.1 వద్ద గూడ్స్ షెడ్ దిశగా). (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06.53.24.3.55.073 of 2024-25) టెండర్ విలువ : రూ.10,93,36,268- EMD: రూ.6,96,700/- పని పూర్తయ్యే కాలం: 12 నెలలు (పన్నెండు నెలలు) మూసివేత తేదీ: 26.11.2025

1. పని వివరాలు, పోలిన రకం పనుల సమాచారం, అర్హత ప్రమాణాలు మొదలైన టెండర్ నిబంధనలు / ఇతర వివరాలు www.ireps.gov.in వెబ్‌సైట్‌లో ప్రచురించిన టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి. 2. టెండర్ దాఖలు చేసే అభ్యర్థులు టెండర్ మూసుకునే తేదీకి ముందుగా www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి, ఏవైనా మార్పులు / సవరణలు ఉన్నాయా అనే విషయం తనిఖీ చేయాలని సూచించ బడుతుంది.
డివిషనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ

**e-Tender Notice No. GNT/E.19&20/TrD/2025.26** PUB/1389

క్రింది సూచించిన పనుల కొరకు కాంట్రాక్టర్ల నుండి ఈ-టెండర్లు 01.12.2025 న మధ్యాహ్నం 3:30 గంటల వరకు సంతకం చేసిన అధికారి ద్వారా ఆహ్వానించబడుతున్నవి.

క్రమ సంఖ్య: 01 టెండర్ రిఫరెన్స్ నం.: GNT/ E.19/TrD/2025-26, తేది 04.11.2025 టెండర్ పేరు: I) GNT% డివిజన్‌లో 2-లేన్ & 4-లేన్ ROBs నిర్మాణం - మొత్తంగా 5 సంఖ్యలు, OHE మార్పులు మరియు II) డివిజన్‌లో భద్రతా చర్యల భాగంగా కంపోజిట్ ఇన్సులేటర్లను పోర్సిలైన్ ఇన్సులేటర్లతో మార్చే పని. సుమారు మూల్యం : రూ.2,64,15,330.47- EMD: రూ.2,82,100/- - టెండర్ ఫారం ధర (రీఫండబుల్ కాదు) : లేదు / NIL

క్రమ సంఖ్య: 02 టెండర్ రిఫరెన్స్ నెం.: GNT/ E.20/ TrD/2025-26, తేదీ.04.11.2025 టెండర్ పేరు: GNT డివిజన్ - 35 వంతెనల కోసం ఇప్పటికే ఉన్న స్టీల్ గిర్డర్లను PSC స్లాబ్‌లతో భర్తీ చేయడం-OHEకి మార్పులు. సుమారు విలువ : రూ.1,62,89,713/- EMD: రూ.2,31,500/- టెండర్ ఫారమ్ ధర (తిరిగి చెల్లించబడదు) లేదు

ఇ-బిడ్లను ఆన్‌లైన్‌లో సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం 01.12.2025 నుండి 15.30 గంటల వరకు టెండర్ తెరవడానికి గడువు తేదీని తరువాతి తేదీన సెలవు దినంగా ప్రకటిస్తే, టెండర్లు తదుపరి పని దినాన తెరవబడతాయి. ఏవైనా వివరణాత్మక సమాచారం కోసం 04.11.2025న లేదా ఆ తర్వాత 01.12.2025న 15.30 గంటల వరకు www.ireps.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వండి. ఏదైనా తదుపరి కమ్యూనికేషన్ / సవరణను ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయాలి.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TRD, గుంటూరు

**e-Tender Notice No. N-SG-36 -2025-26-CCTV-27 Dt. 04.11.2025** PUB/1390

భారత రాష్ట్రపతి తరఫున మరియు వారి తరఫున సీనియర్ DSTE/NED ఈ క్రింది పనుల కోసం E-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

N-SG-36-2025- టెండర్ నంబర్ & తేదీ: 26-CCTV-27 తేదీ 04.11.2025 పని పేరు: నాందేడ్ డివిజన్‌లోని ఛత్రపతి సంభాజీనగర్, జల్నా మరియు పర్భనీ గూడ్స్ షెడ్లలో IP ఆధారిత వీడియో నిఘా వ్యవస్థ (CCTV కెమెరాలు) ఏర్పాటు. అంచనా వేసిన ప్రాజెక్ట్ ఖర్చు : రూ.77,08,707/- బిడ్ భద్రత : రూ.1,54,200/- పని పూర్తి కాలం 12 నెలలు బిడ్ ముగింపు తేదీ (బిడ్ గడువు తేదీ): 27.11.2025 15.00 వద్ద గంటలు బిడ్ ప్రారంభ తేదీ: 27.11.2025 15:00 గంటల తర్వాత ఆఫర్ చెల్లుబాటు: బిడ్ ముగింపు తేదీ నుండి 60 రోజులు. టెండర్ బుక్‌లెట్ ధర : ఉన్నాయి/బిడ్డింగ్‌లు ఇండియన్ రైల్వే ఈ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.inలో ఉన్నాయి.
ఈ టెండర్‌కు మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు. మరిన్ని వివరాలను www.ireps.gov.inలో చూడవచ్చు.
సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, నాందేడ్

**e-Tender Notice No. NED/E-26 &27/2025-26 Dt.04.11.2025** PUB/1391

www.ireps.gov.in లో ఈ క్రింది E- టెండర్లకు ఆఫర్లు ఆహ్వానించబడ్డాయి

క్రమ సంఖ్య: 01 టెండర్ నం.: NED/E- 26/ 2025-26 పని పేరు: నాందేడ్ డివిజన్: నాందేడ్‌లోని డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో లైటింగ్ ఏర్పాట్ల మెరుగుదల. సుమారు ఖర్చు : రూ.1,14,50,809/- బిడ్ సెక్యూరిటీ : రూ.2,07,300/- ఆఫర్ చెల్లుబాటు: 60 రోజులు పూర్తయిన వ్యవధి: 6 నెలలు అందుబాటులో ఉంది: www.ireps.gov.in, నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ కింద ముగింపు తేదీ మరియు సమయం: 26.11.2025 15.00

క్రమ సంఖ్య: 02 టెండర్ నంబర్: NED/E-27/2025-26 పని పేరు: NED డివిజన్‌లోని LSR, BDU,|| KODI, SCO, SELU, PG, MQL, PAU,| MUE, GNH, WHM మరియు KNVT స్టేషన్లలో ట్రాక్ మెషిన్ (TM) సైడింగ్‌ల కోసం విద్యుత్ సరఫరా ఏర్పాట్లు. సుమారు ఖర్చు : రూ.3,20,54,756/- బిడ్ సెక్యూరిటీ : రూ.3,10,300/- ఆఫర్ చెల్లుబాటు: 60 రోజులు పూర్తయిన వ్యవధి: 12 నెలలు అందుబాటులో ఉంది: www.ireps.gov.in, నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ కింద. ముగింపు తేదీ మరియు సమయం: 26.11.2025 యొక్క 15.00 గంటలు.

టెండర్ డాక్యుమెంట్ కోసం, అర్హత ప్రమాణాల వివరాలు, ప్రత్యేక షరతులు మొదలైన వాటి కోసం పైన పేర్కొన్న విధంగా మా వెబ్‌సైట్‌ను సందర్శించండి. ఆఫర్ సమర్పించే ముందు ఆన్‌లైన్‌లో ఏదైనా దిద్దుబాటు ప్రచురించబడిందో లేదో తనిఖీ చేయాలని సూచించబడింది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రిక్), నాందేడ్
A1759

మరిన్ని టెండర్ నిబంధనలు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను సందర్శించండి
https://www.ireps.gov.in
లేదా
www.scr.indianrailways.gov.in

# ఉద్యోగికి పెన్షన్ సాంఘిక భద్రతా హక్కు

## ప్రభుత్వ ఉద్యోగులపై దాడిని ఖండించిన టీఎన్జీవో జిల్లా చైర్మన్, అధ్యక్షులు దారం

కరీంనగర్, నవంబర్6(భారతశక్తి ప్రతినిధి):

రిటైర్మెంట్ పెన్షన్ అనేది ఉద్యోగికి ప్రభుత్వం ఇచ్చేది భిక్ష కాదని, రాజ్యాంగ బద్ధంగా 35 సంవత్సరాలు ప్రభుత్వానికి ప్రజలకు చేసిన సేవలకు గుర్తుగా ప్రభుత్వం అందించే సాంఘిక భద్రతా హక్కని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు. గురువారం టీఎన్జీవో జిల్లా సంఘం కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆవేదన, పెన్షన్ సమస్య, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యం, ఉద్యోగులపై జరుగుతున్న దాడులు, 317 జీవో ప్రభావం వంటి అనేక కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1-9-2004 తర్వాత నియమితులైన ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటికీ పెన్షన్ అందకపోవడం తీవ్రమైన అన్యాయమని, 2004 తర్వాత ప్రజాప్రతినిధులు మాత్రం పెన్షన్ పొందుతున్నారంటే ఇది ప్రభుత్వ వ్యవస్థలో ఇద్దరి మధ్య తారతమ్యాలు సూచిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగుల్లో అసహనాన్ని పెంచుతుందని అభిప్రాయపడ్డారు . పెన్షన్ అనేది భిక్ష కాదని అది ప్రభుత్వానికి ప్రజలకు 30%-%35 సంవత్సరాల పాటు సేవ చేసిన ఉద్యోగికి ఇవ్వాల్సిన సాంఘిక భద్రతా హక్కుని పేర్కొన్నారు. భారత సుప్రీం కోర్టు కూడా ఈ అంశంపై స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం దానిని అమలు చేయకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్, జీపీఎఫ్, ఇన్సూరెన్స్, లీవ్ సాలరీ, మెడికల్ బిల్లులు వంటి చెల్లింపులు నెలల తరబడి వాయిదా పడుతున్న పరిస్థితిని ప్రస్తావిస్తూ 30 నుండి 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవ చేసిన ఉద్యోగులు ఈరోజు తమ కుమార్తెల పెళ్లిళ్ళు చేయలేక, అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనలో ఉన్నారని అన్నారు.ఇది కేవలం ఉద్యోగుల బాధ మాత్రమే కాకుండా ప్రభుత్వ సేవలోకి రావాలనుకునే ప్రతి నిరుద్యోగి కుటుంబ ఆందోళన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులపై జరుగుతున్న దాడులు, అవమానకర వ్యాఖ్యల పట్ల తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి అంటే ప్రభుత్వ వ్యవస్థపైనే దాడి చేసినట్లేనని వ్యాఖ్యానించారు. అలాంటి చర్యలకు పాల్పడేవారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఏసీబీ అధికారులు చిరు ఉద్యోగుల పై దాడులు చేసే ముందు, వీరిపై జిల్లా అధికారుల ఒత్తిడి ఉందా, నిర్ణయాధికార పరిమితులు ఏమైనా అతిక్రమించబడుతున్నాయా అన్న విషయాలను సవివరంగా పరిశీలించే విధంగా చూడాలని కోరారు ఒక్కరి నిర్లక్ష్యం కూడా శిక్షార్హుడిగా మారకుండా చూడవలసిన బాధ్యత న్యాయపరమైన విచారణ ద్వారా తీసుకోవాలని సూచించారు. నిరుపేద చిరు ఉద్యోగులను బలిపశువులుగా మారకుండా ఏసీబీ అధికారులు కర్తవ్యపరంగా రక్షించాలన్నారు. 317 జీవో, జోన్ల విభజన, జిల్లాల పునర్విభజన వలన ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ క్యాడర్ స్ట్రెంత్ పెంచకుండానే జిల్లాల విభజన జరపడం వల్ల పదోన్నతులు నిలిచిపోయాయని, హెచ్ఆర్ఏ తగ్గిందని, కుటుంబాలు విడిపోయాయని పేర్కొన్నారు. ఈ అయోమయ పరిస్థితి తొలగించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నేతలు ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని ఎన్నికల మేనిఫెస్టో అంశంగా కాకుండా రాజ్యాంగబద్ధమైన బాధ్యతగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం లక్ష్మణరావు జిల్లా కార్యవర్గ సమావేశ తీర్మాన ప్రతులను చదివి వినిపించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఒంటేల రవీందర్ రెడ్డి, జిల్లా ట్రెజరర్ ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సందీప్ రావు, సర్దార్ హర్మేందర్ సింగ్, హరికృష్ణ.

కరీంనగర్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్రావు, తిమ్మాపూర్ యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్, కార్యదర్శి నాగరాజు, రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి కొమ్మెర శ్రీనివాసరెడ్డి, చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్, కార్యదర్శి గిరిధర్ రావు, హుజురాబాద్ అధ్యక్షులు చింతల సందీప్, జిల్లా నాయకులు ఇరుమల్ల శారద రమేష్ గౌడ్, సునీత శంకర్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, అనిల్ కుమార్, మమ్మీత్ సింగ్, ఎవి రాజేశ్వరరావు, జలాలుద్దీన్, అక్బర్, గోవింద,ప్రతి శ్రీనివాస్, భీమ్ రావు, బల్బీర్ సింగ్, మల్ల రాజేశ్వరరావు,పవన్ కుమార్, నగేష్ గౌడ్, వెలిచాల శ్రీనివాసరావు, సరిత,విజయలక్ష్మి,రాధాకృష్ణారెడ్డి, కొండయ్య, రాజమల్లయ్య,హారిప్రియ,సుస్మిత, లవ కుమార్, సుధాకర్ రెడ్డి, లత, కరుణాకర్, అస్గర్ అలి, కమలాకర్, శంషుద్దీన్, శ్రీనివాస్, నరసయ్య, కోట రామస్వామి, రాజు,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గంధోత్సవం

### -పెద్ద దర్గాలో గంధాన్ని సమర్పించిన పీఠాధిపతి

వైయస్సార్ కడప జిల్లా, నవంబర్ 6(భారత శక్తి): దేశంలోనే ప్రసిద్ధ సూఫీ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన కడప , అమీన్‌పీర్ పెద్దదర్గాలో వెలసిన హజరత్ సూఫీ సరమస్సాని చల్లాకష్ ఖ్వాజా సయ్యద్‌షా ఆరీఫుల్లా మొహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ చిష్టివుల్ ఖాద్రి ఉరుసు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి.

అమీన్ పీర్ దర్గా ఉరుసు మహోత్సవం పెద్ద దర్గాలో సూఫీ సర్ మస్త్ సాని చిల్లా కష్ ఆరిఫుల్లా మహమ్మద్ మొహమ్మద్ ఉల్ చిష్తి ఉల్ ఖాదరి వారి గంధ మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది.

ఉరుసు లో మొదటి రోజు లో భాగంగా ఉదయం 10 గంటలకు ఫకీర్ల మేళ తాళాలతో దర్గా నుండి బయలుదేరి బాదుల్లా ఖాన్ మకాన్ చేరుకొని అక్కడ ఫతేహా సమర్పించి అన్న ప్రసాదం పంపిణీ జరిగింది. అనంతరం సాయంత్రం మూడు గంటలకు తిరిగి దర్గాకు చేరుకున్నారు. దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుస్సేనీ గారు మలాంగ్ షా మూడు రోజుల దీక్ష కొరకు గద్ది నషీన్ పై కూర్చోబెట్టినారు. మూడు రోజులు నిద్రాహారాలు మాని తప్పా బంగిమలు ఉంటూ ఈ దర్గా పూర్వపు గురువుల సూఫీ యోగ తత్వాన్ని ప్రదర్శించారు.రాత్రి 9 గంటలకు గంధ మహోత్సవం ప్రారంభమైంది. పీఠాధిపతి స్వగృహం నుండి గంధకలశం తీసుకొని వచ్చి స్వామివారి మజార్ మీద సమర్పించి ఫతేహా సమర్పించారు. రాత్రి 10 గంటలకు ప్రముఖ ఖవ్వాలి అస్లాం అనీస్ రైస్ చే గొప్ప ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఇప్పటికే నగరమంతా విద్యుత్ దీపాలతో ధగ ధగ లాడుతున్నది వచ్చే భక్తుల కోసం పీఠాధిపతి ఆధ్వర్యంలో ఉచిత వసతి భోజన వసతి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగినది

ప్రముఖ సంగీత విద్వాంసుడు ఏఆర్ రెహమాన్ పెద్ద దర్గా ఉరుసు గంధ మహోత్సవంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఫకీర్లు ఇతర దర్గాల పీఠాధిపతులు,ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన భక్తాదులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో నడిరోడ్డుపై హత్య

## గంటల్లోనే నిందితులను పట్టుకున్న పోలీసులు

భారతశక్తి ప్రత్యేక ప్రతినిధి (నవంబర్ 7)

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జగద్గిరిగుట్ట బస్‌స్టాప్ వద్ద 05-11-2025న నడిరోడ్డుపై జరిగిన హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. బాలానగర్ %ూూ% బృందం సహకారంతో జగద్గిరిగుట్ట పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు.

పాత శత్రుత్వం కారణంగా టి. బాల శౌరెడ్డి ఏ బాద్‌షా (21) తన స్నేహితులు సయ్యద్ మహమూద్ (28) మరియు లిలిరేవో ఆదిత్య ఏ అదిల్ ఏ ఆది (26)లిలితో కలిసి పథకం వేసి, రోషన్ కుమార్ సింగ్ (22) అనే ఆటో డ్రైవర్‌ను బస్‌స్టాప్ వద్ద పిలిపించి దారుణంగా కత్తితో పొడిచి చంపాడు.

పాత గొడవల నేపథ్యంలో రోషన్ షరీఫ్ అనే వ్యక్తి పక్షాన నిలవడం, బాల శౌరెడ్డిని హెచ్చరించడం వల్ల పగ పెంచుకున్నాడు. ప్రతీకారంగా %ూ౫ఓశీ౫% ద్వారా కత్తి కొనుగోలు చేసి హత్య ప్రణాళిక రూపొందించాడు.



సాయంత్రం ముగ్గురూ బైక్‌పై వచ్చి, బస్‌స్టాప్ వద్ద రోషన్‌ను కలిశారు. మహమూద్ వెనుకనుంచి పట్టుకోగా, బాల శౌరెడ్డి కత్తితో ఛాతీ, పొట్ట, వెన్నుపై దారుణంగా పొడిచాడు. తీవ్రంగా గాయపడిన రోషన్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

సీజ్ చేసిన వస్తువులు:కత్తి, నిందితుల రక్తపుమచ్చల బట్టలు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బైక్, మొబైల్ ఫోన్లు.

నిందితుల పూర్వ చరిత్ర:

బాల శౌరెడ్డి ు రెండు హత్యాయత్నం కేసుల్లో నిందితుడు.

ఆదిత్య రెండు క్రిమినల్ కేసుల్లో నిందితుడు.

మృతుడు రోషన్ ు అనేక క్రిమినల్ కేసుల్లో (302, Arms Act, 120B మొదలైనవి) నిందితుడు.

కేసు ఛేదన:

డీసీపీ () వి. శోభన్ కుమార్, ఏసీపీ వి. నరేశ్ రెడ్డి పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్లు బి. వెంకటేశం (జగద్గిరిగుట్ట), శివకుమార్ (SOT) నేతృత్వంలోని బృందం సీసీటీవీ విశ్లేషణ, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేసింది.

సైబరాబాద్ పోలీసుల విజ్ఞప్తి:

హింసాత్మక సంఘటనలు జరిగితే వీడియోలు తీయడం కంటే వెంటనే Dial%100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సమయానికి సమాచారం ఇవ్వడం ప్రాణాలను కాపాడగలదని తెలిపారు.

# కలెక్టర్లతో విసి ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ అధికారి సమీక్ష..!




వైఎస్ఆర్ కడప జిల్లా, నవంబర్ 6(భారత శక్తి): రాష్ట్రంలో నిర్వహించాల్సిన "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" ఆఫ్ ఎలెక్టోరల్ రోల్స్ (SIR-2025) కార్యక్రమ కార్యాచరణ ప్రణాళికపైపై.. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుండి.. రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్ష సమావేశానికి కడప జిల్లా కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది తదితర అధికారులు హాజరయ్యారు.

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, ఆంధ్ర ప్రదేశంలో నిర్వహించనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ ((SIR-2025)) కార్యక్రమంపై.. పలు మార్గదర్శకాలను వర్చువల్ విధానంలో జిల్లా ఎన్నికల అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

(SIR-2025)కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి అర్హత ఉన్న పౌరుడు ఓటర్ల జాబితాలో నమోదు కావడం, అనర్హులు తొలగింపు చేయటం, జాబితా పారదర్శకంగా ఉండటం లక్ష్యంగా చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్లకు సూచించారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన ముఖ్యం:రాచకొండ సైబర్ క్రైమ్స్ డి సి పి నాగలక్ష్మి

ప్రత్యేక ప్రతినిధి, భారతశక్తి (నవంబర్ 7):

రాచకొండ పోలీస్ వారి ఆధ్వర్యంలో సీనియర్



సిటిజెన్ కి సైబర్ నేరాల పై అవగావన సదస్సు ను తేదీ 06-11-2025 రోజున ఉదయం 10:30 గంటలకు నాగోల్ , కో ఆపరేటివ్ బ్యాంకు కాలనీ కమ్యూనిటీ హాల్ నందు కాలనీ అసోసియేషన్ వారి సహకారం తో నిర్వహించబడింది. దీనికి కాలనీ పెద్దలు, యువజనులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సైబర్ నేరాగాళ్ల ఉచ్చులో పడకుండా ఉండటానికి పలు జాగ్రత్తలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం. లో రాచకొండ సైబర్ క్రైం డీసీపీ శ్రీమతి నాగ లక్ష్మి, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏసీపీ హరికృష్ణ.. రాచకొండ సైబర్ క్రైం. పోలీస్ స్టేషన్ ఏసీపీ శివ శంకర్, %ూడీ% నగర్. ఏసీపీ కృష్ణయ్య. గౌడ్,. నాగోల్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ పాల్గొన్నారు.

# బాలికల హాస్టళ్ల ఆకస్మిక తనిఖీలు: రాచకొండ పోలీసుల నూతన ఒరవడి.

ప్రత్యేక ప్రతినిధి, భారతశక్తి (నవంబర్ 7):

రాచకొండ మహిళా భద్రతా విభాగం, షి టీమ్ బృందాలు, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ %=ఖూజ% ( రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్) సమన్వయంతో, చైర్మన్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ జి. సుధీర్ బాబు ఐపీఎస్



నాయకత్వం మరియు మార్గదర్శకత్వంలో, 'స్టే సేఫ్' చొరవ కింద సరూర్ నగర్ ప్రాంతంలోని పీజీ బాలికల హాస్టళ్లలో సమగ్ర ఆడిట్ నిర్వహించాయి. ఈ సౌకర్యాలలో నివసించే మహిళల భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి ఈ సమగ్ర వ్యాయామం చేపట్టబడింది. ఆహార పరిశుభ్రత, శిక్షణ పొందిన వాచ్‌మెన్ ఉనికి, అగ్నిమాపక భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటం, %జబుఎ% కెమెరాల పని పరిస్థితి మరియు క్రియాత్మక ప్రథమ చికిత్స కిట్ లభ్యత వంటి అన్ని కీలకమైన భద్రత మరియు కార్యాచరణ పారామితులను బృందాలు నిశితంగా తనిఖీ చేశాయి. మహిళలకు సురక్షితమైన మరియు భద్రమైన వాతావరణాన్ని సృష్టించడంలో కౌన్సిల్ యొక్క నిబద్ధతను ఈ చురుకైన చర్య పునరుద్ఘాటిస్తుంది.

# స్నేహిత ద్వారా విద్యార్థులకు ధైర్యం, భరోసా కల్పించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, నవంబర్6(భారతశక్తి ప్రతినిధి):

స్నేహిత కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రక్షణ, భద్రత, బాలబాలికల చట్టాలపై విస్తృతమైన అవగాహన కల్పించాలని, తద్వారా వారిలో ధైర్యం, భరోసా నింపాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గురువారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్నేహిత రెండో దఫా అవగాహన కార్యక్రమాలపై కళాశాలతో వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బందితో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలబాలికలకు రక్షణ, భద్రతపై అన్ని పాఠశాలల్లో ఇదివరకే ఒక దఫా అవగాహన కార్యక్రమాలు పూర్తి చేశామని అన్నారు. ఈ కారణంగా విద్యార్థుల్లో అవగాహన వచ్చి తద్వారా ధైర్యంగా ఫిర్యాదులు చేసే స్థాయికి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేసేందుకు వ్యవసాయ, వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్, డిఆర్డి ఏ మెప్మా, పంచాయతీ అధికారులు, సిబ్బందితో ప్రతి మండలానికి ఒక టీం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బృందాలు ప్రతి మంగళవారం రెండు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మమేకమై వారి భద్రత, రక్షణకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలుసుకుంటారని అన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం, లైంగిక వేధింపులు ఎలా ఎదుర్కోవాలో ఎలా ఫిర్యాదు చేయాలో ఈ సభ్యులు తెలియజేస్తారని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుండి గాని, బయట వ్యక్తుల నుండి గాని ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో తమ ఫిర్యాదును వేయాలని చెప్పారు. ఈ ఫిర్యాదు పెట్టెను షీ టీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు నమ్మకం, భరోసా కల్పించాలని, అది సామాజిక బాధ్యత అని అన్నారు. బాలికల రక్షణ పట్ల తల్లిదండ్రుల కన్నా ఎక్కువ బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, మానవీయ కోణంలో వ్యవహరించాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు తామున్నామనే నమ్మకం కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంగా ఫిర్యాదు చేసేలా స్నేహిత బృందాలు విస్తృత




అవగాహన కల్పించాలని అన్నారు. సమన్వయంతో రెండవ దఫా స్నేహిత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం స్నేహితా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పిడి స్వరూపారాణి, షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీలత, అడిషనల్ డిఆర్డిఓ రవికుమార్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, అధికారులు, ఐసిడిఎస్ మెప్మా డి ఆర్ డి ఏ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులను గోస పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

## విద్యార్థులకు ఫీజు కష్టాలను తీర్చిన కేంద్ర మంత్రి ధన్యవాదాలు

## బోరబండ మీటింగ్ అనుమతులు రద్దు చేయడం అన్యాయం

## బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి

కరీంనగర్, నవంబర్6(భారతశక్తి ప్రతినిధి):



డిగ్రీ , పీజీ , ఇంజనీరింగ్ , ఫార్మసీ కాలేజీలు మూతపడి నాలుగు రోజులవుతుందని , ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలను, విద్యార్థులను గోస పెడుతుందని. బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలల కాలం గడిచిన నేటికీ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించే వరకు కళాశాలలు బంద్ కొనసాగుతుందనియాజమాన్యాలు ప్రకటించడంతో విద్యార్థులు అకాడమిక్ ఇయర్ నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన మండిపడ్డారు. కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పేద విద్యార్థుల చదువుల కష్టాలను తీర్చాలనే దృఢ సంకల్పంతో ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు. లోగడ సైకిళ్లను పంపిణీ చేసి వారి రవాణా కష్టాలు తీర్చి అండగా నిలిచారన్నారు. నేడు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 12292 మంది విద్యార్థిని విద్యార్థులందరికీ కేంద్రమంత్రి తన జీతం నుండి పరీక్ష ఫీజు చెల్లిస్తానని ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థుల టెన్త్ ఎగ్జామ్ ఫీజు పూర్తిగా చెల్లించేందుకు ముందుకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే గురువారం రోజున బోరబండలో షెడ్యూల్ ప్రకారం ఈరోజు సాయంత్రం బోరబండలో కొనసాగాల్సిన కేంద్ర మంత్రి మీటింగ్ కు అనుమతి ఇచ్చి రద్దు చేయడంపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి పోలీసులు తలొగ్గడం సరికాదన్నారు.

# రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

ములుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ 6 (భారత శక్తి): జిల్లా వ్యాప్తంగా రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఖరీఫ్ 2025-26 వానాకాలం సీజన్లో రైతుల వద్ద నుండి వరి ధాన్యం మద్దతు ధర క్రింద కొనుగోలు చేయుటకు మొత్తం (184) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయుటకు జిల్లా యంత్రాంగం నిర్ణయించినట్లు, ఇందులో మహిళా సంఘాల ద్వారా (59), ప్రాథమిక సహకార సంఘాల ద్వారా (99), రైతు ఉత్పాదక సంస్థ ద్వారా (8) మరియు గిరిజన సహకార సంస్థ ద్వారా (18) నిర్వహించుటకు అనుమతి ఇవ్వటం జరిగినది.నేటివరకు మొత్తం (184) ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవటం జరిగినది. ఇందులో మహిళా సంఘాల ద్వారా (59), ప్రాథమిక సహకార సంఘాల ద్వారా (99), రైతు ఉత్పాదక సంస్థ ద్వారా (8) మరియు గిరిజన సహకార సంస్థ ద్వారా (18) తెరవటం జరిగినది.

అదేవిధంగా మొత్తం (184) ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తార్పలిన్ కవర్లు (3700),తూర్పార యంత్రాలు (184), గ్రెన్ కాలిపర్ (182),పొట్టు తొలిచే యంత్రం (182), తేమ చూసే యంత్రం (184), తూకం వేసే యంత్రం (184), తేమను తీసే యంత్రం (4) మరియు ఖాళీ బస్తాలు (37,08,270) అవసరం అవుచున్నది.నేటివరకు తార్పలిన్ కవర్లు (1318),తూర్పార యంత్రాలు (56), గ్రెన్ కాలిపర్ (25),పొట్టు తొలిచే యంత్రం (25), తేమ చూసే యంత్రం (81), తూకం వేసే యంత్రం (87), తేమను తీసే యంత్రం (4) మరియు ఖాళీ బస్తాలు (2,50,348) కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేయటం జరిగినది.

అదేవిధంగా నేటి వరకు (4184572.40) విలువ గల (175.160) మెట్రిక్ టన్నుల ధాన్యం (31) మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి (0.00) విలువ గల (0.000) మెట్రిక్ టన్నుల ధాన్యం (0) మంది రైతులకు డబ్బులు చెల్లించటం జరిగినది. దానితో పాటుగా ప్రతి క్వింటాలుకు రూ.500/- బోనస్ ప్రకారం మొత్తం రూ 0.00 రైతులకు చెల్లించటం జరిగింది.అదేవిధంగా ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లాలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రానికి (0) మంది రైతులు ఫిర్యాదు చేయగా (0) సమస్యలు పరిష్కారం చేయటం జరిగినది, మిగిలినవి కూడా పరిష్కరించటం జరుగుచున్నది.

గత వానాకాలం 2024-25 సీజన్లో నేటి వరకు (0.000) మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈ వానాకాలం 2025-26 సీజన్లో (175.160) మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనైనది.

ఆదేవిధంగా! జిల్లా యంత్రాంగం ఈ వానాకాలం 2025-26 సీజన్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు చర్య తీసుకొనుటకు నిశ్చయించినది. అదేవిధంగా ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లాలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రం టోల్ ఫ్రీ నెం. 9347416178 అదేవిధంగా పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయం,హైదరాబాద్ టోల్ ఫ్రీ నెం. 180042500333/1967 నకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి : జిల్లా కలెక్టర్

ములుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ 6 (భారత శక్తి) : మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి



లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామము లోని మారేడుగొండ చెరువులో గురువారంజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ %డ% స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు, జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు సాదు రఘు, జిల్లా మత్స్య శాఖ అధికారి టి.సల్మాన్ రాజు, లక్ష్మీదేవిపేట సొసైటీ అధ్యక్షుడు సాదు శంకర్ లతో కలిసి చేప పిల్లలను చెరువు లో వదిలారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-2026 సం: నకు (478) సీజనల్ చెరువులు, (02) రిజర్వాయర్ లు , (08) పెరినియల్ చెరువులలో 1,57,55,224 లక్షలచేప పిల్లల విడుదల/పంపిణీ కొరకు అన్నిఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. చేప పిల్లల పంపిణీ ద్వారా చేపల ఉత్పత్తి, దిగుబడులు పెరగడం,మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరగడం, దళారుల ప్రమేయం తగ్గడం, మత్స్య కారులు స్వేచ్ఛగా అమ్ముకోవడం వలన గ్రామీణ ప్రాంతాలలోని వినియోగదారులకు తాజా చేపలు అందుబాటు ధరలకు దొరకడం, ఇతర ప్రాంతాలకుఎగుమతులు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ టెక్నికల్ ఆఫీసర్ పి.రమేష్, ఎఫ్.ఎ.ఎస్. మౌనిక, ప్రజా ప్రతినిధులు, మత్స్య కారులు, తదితరులు పాల్గొన్నారు.

# దస్ట్ తరలిస్తున్న టిప్పర్ సీజ్.

వేములవాడ, నవంబర్ 6 (భారతశక్తి): నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్ లో దస్ట్ తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించినట్లు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి



తెలిపారు. గురువారం వేములవాడ పట్టణ పరిధిలోని తిప్పాపూర్ బస్టాండ్ లో వాహనాల తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా నిర్లక్ష్యంగా టిప్పర్ లో దస్ట్ తరలిస్తు ఇతర వాహనాలకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని,భారీ వాహనాల్లో దస్ట్, గ్రావెల్, కంకర తరలించే సందర్భల్లో ప్రజలపై పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని లేని యెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఎస్పి హెచ్చరించారు.

# కార్తీక పౌర్ణమి వేడుకల్లో దీపాలు వెలిగించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 6:

సంగారెడ్డి పట్టణంలో కార్తీక పౌర్ణమి వేడుకలను బుధవారం సాయంత్రం స్థానిక రామ్ మందిర్ లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక దీపోత్సవం కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులతో కలిసి జగ్గారెడ్డి ప్రత్యేక దీపాలంకరణ కార్యక్రమంలో దీపాలు వెలిగించారు. దీపాల కాంతులతో ఆలయం దేదీప్యమానంగా వెలిగిపోయింది. భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి పట్టణ ప్రజలకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాలలో పాల్గొనడం పై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు పట్టణ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



# సదర్ ఉత్సవాల్లో జగ్గారెడ్డి సందడి

## గొల్ల కురుమలను ఆట పాట పాడి ఉత్సాహపరిచిన జగ్గారెడ్డి

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, నవంబర్6:

కార్తీక పౌర్ణమి రోజున పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలో కురుమ గొల్ల యాదవుల ఆధ్వర్యంలో నిర్వహించిన సదరు ఉత్సవాల్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సందడి చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొని గొల్ల



కురుమలతో ఆడి పాడారు. ఈ సందర్భంగా 18 దున్న పోతుల విన్యాసాలను ప్రత్యేకంగా వీక్షించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ సదర్ సమ్మేళనాలను వైభవంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. కుర్మ యాదవులు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. గొల్ల కురుమల తరపున చర్యాల ఆంజనేయులును సుడా చైర్మన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహకు చెప్పడం జరిగిందన్నారు. గత దసరా ఉత్సవాల్లో కూడా సంతోష్ ను చైర్మన్ చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. ప్రదీప్ శ్రీశైలం బాలు నాగు ప్రశాంత్ ఒగ్గు నరేష్ లకు రాజకీయంగాఅవకాశాలుంటాయని భరోసా కల్పించారు. నేను మీ జగ్గారెడ్డి నేనని పులి సింహం అని పిలవకండి అని సూచించారు. గొల్ల కురుమల తో పాటు ప్రతి ఒక్కరు సదరు ఉత్సవాల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. సదర్ ఉత్సవాలను చూస్తుంటే ఆనందం వేస్తుందని పేర్కొంటూ కృష్ణుడి పాట పాడి అలరించారు. అనంతరం దున్నపోతులపై నిలబడి యాదవులతో కలిసి జగ్గారెడ్డి తీన్మార్ స్టెప్పులు వేశారు. కార్యక్రమంలో గొల్ల కురుమ నాయకులు యువకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# హరీష్ రావును కలిసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి ప్రతినిధి, నవంబర్ 6:



నగరంలోని నర్సింగ్ హోమ్ కన్వెన్షన్ లో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి దివంగత తన్నీరు సత్యనారాయణరావు దశదినకర్మ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై సత్యనారాయణ రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం హరీష్ రావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి.

## భారీ వాహనాల డ్రైవర్లకు అవగాహన సదస్సు కార్యక్రమం.



వేములవాడ, నవంబర్ 06( భారత శక్తి): రోడ్డు పై వాహనాలు నడిపే డ్రైవర్లకు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి అన్నారు. వేములవాడలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు,వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు గురువారం పట్టణంలోని రాజరాజేశ్వర్రి ఫంక్షన్ హాల్ లో హెవీ వెకిల్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నియమాలపై దిశ నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరిస్తూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించాలని పిలుపునిచ్చారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, కండిషన్ లో లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. ముఖ్యంగా ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ లోడ్,రాంగ్ రూట్లో ప్రయాణించడం,కండిషన్ లో లేనటువంటి వాహనాలు నడపటం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు దూర ప్రయాణం చేసే సందర్భంలో సరైన విశ్రాంతి తీసుకోవాలని దీని వల్ల ప్రమాదాలు నివారించవచ్చని,ప్రతి వాహనదారుడు వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి.పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలని, మద్యం సేవించి,సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.డ్రైవింగ్ అనేది వృత్తి మాత్రమే కాదని, అది అనేకమంది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉందని గుర్తు చేశారు.అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రత నియమాలను పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు. ఈసమావేశంలో పట్టణ సీఐ వీరప్రసాద్, ఎస్.ఐ లు రామ్మోహన్, రాజు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్న నీటి పారుదల వివరాల గణాంక ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,నవంబర్ 6(భారత శక్తి): చిన్న నీటిపారుదల గణాంక వివరాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, 7వ చిన్న నీటి పారుదల గణాంక నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిన్న నీటిపారుదల కింద వచ్చే సహజ, మానవ నిర్మిత బోర్లు, బావులు, చెరువులు, కుంటలు, కాలువలు, తదితర వివరాలన్నింటినీ పకడ్బందీగా సేకరించాలని అన్నారు. ఈ సర్వే నిర్వహణ కొరకు గ్రామీణ స్థాయిలో జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులను ఎన్యూమరేటర్లుగా నియమించాలని అన్నారు. వివరాల నమోదుకు సంబంధించి నిర్దేశించిన అప్లికేషన్ గురించి సర్వే అధికారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని వివరించారు. చిన్న నీటిపారుదల వివరాలన్నింటిని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని అన్నారు. ఈ వివరాలు ప్రభుత్వాలకు పాలసీలు రూపొందించడంలో తోడ్పడతాయని తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథం గొప్పగుణం

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

### బైపాస్ రోడ్డులో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన జగ్గారెడ్డి



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 5:

సంగారెడ్డి పట్టణ సమీపంలోని బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేతులమీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రక్షిత మంచినీటినీ ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో సేవా దృక్పథం తో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జగ్గారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, ప్లాంట్ నిర్వాహకులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్) ని.. మరింత అభివృద్ధి పథంలో నడిపించాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

## అన్ని విభాగాల్లో అవసరమైన వైద్య పరికరాల కోసం రూ 3.5 కోట్ల ప్రతిపాదనలు ఆమోదం

వైయస్సార్ కడప జిల్లా, నవంబర్ 6(భారత శక్తి): జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న జిల్లా సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్) ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని హెచ్.డి.ఎస్. ఛైర్మెన్, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సభ్యులను ఆదేశించారు. రిమ్స్ ప్రభుత్వ వైద్యకళాశాల బోర్డు మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్, జిజిహెచ్ హెచ్ డీఎస్ చైర్మన్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగిన 51వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.కె.నాగరాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రజా స్పందనలలో కడప జిజిహెచ్ మంచి ప్రతిభ కనపరిచినందుకు డాక్టర్లను అభినందించారు. జిజిహెచ్ లో అన్ని విభాగాల్లో డాక్టర్లు ఉన్నారని ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందించాలన్నారు.అలాగే క్రింది స్థాయి సిబ్బంది రోగుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. వైద్య విభాగాధిపతులు కేవలం వైద్యం వరకే పరిమితం కాకుండా ఆయా విభాగాల్లో పరికరాల నిర్వహణ, యాజమాన్యంపై కూడా దృష్టి సారించాలన్నారు.జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి.. కేవలం జిల్లా ప్రజలకు మాత్రమే కాకుండా రాయలసీమ స్థాయిలో కూడా ప్రజలకు అత్యుత్తమ, మెరుగైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. సువిశాలమైన, ఆహ్లాదకరమైన వాతావరణంతో మెరుగైన వైద్యసేవలతో వేలాది మంది ప్రజలు ప్రతి నిత్యం ఆరోగ్య రక్షణ కల్పిస్తున్న జిజిహెచ్ ఆసుపత్రిని మరింత అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని హెచ్.డి.ఎస్. సభ్యులకు సూచించారు. జిజిహెచ్ పరిధిలో ఇప్పటికే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కేన్సర్ రీసెర్చ్ ఆసుపత్రి, నేత్ర వైద్యశాల, మానసిక వైద్యశాలలు అందుబాటులో వున్నాయన్నారు. రాయలసీమలోనే అత్యాధునిక వైద్య సేవలు అందించే మెడికల్ హబ్ గా వైఎస్ఆర్ జిల్లా జిజిహెచ్ విస్తృత సేవలు అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యం దిశగా జిజిహెచ్ అభివృద్ధి సొసైటీ ముందుకెళుతోందన్నారు. భవిష్యత్తులో జిజిహెచ్ ను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ



సభ్యులు, వైద్య సిబ్బందిని కోరారు.అనంతరం.. జిజిహెచ్ లోని అన్ని విభాగాల వైద్యాధిపతులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆయా విభాగాల్లో అవసరమైన వసతులు, సదుపాయాలు, వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది తదితర అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు.అజెండా మేరకు అన్ని విభాగాలలో పూర్తి వివరాలను చర్చించిన అనంతరం జిజిహెచ్ లో అవసరమైన వైద్య పరికరాల కోసం రూ3.5 కోట్ల విలువైన పరికరాలను కొనుగోలు ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. ఇప్పటికే పురోగతిలో ఉన్న పలు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా జిజిహెచ్ సూపరింటెండెంట్ రిమ్స్ హాస్పిటల్ ప్రోగ్రెస్ పై పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు.50 వ హెచ్ డి ఎస్ మీటింగ్ లో తీసుకున్న యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ను వివరించారు.ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.కెఎస్ఎస్ వెంకటేశ్వర రావు, రిమ్స్ ఎస్డీసీ రంగస్వామి,జిజిహెచ్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జమున,సిఎస్ ఆర్ఎంఓ డా.వై. శ్రీనివాసులు, ఏపీ ఎంఎస్ఐడీసీ ఇఇ ఎ. వెంకటేశ్వర రెడ్డి, ఏపీ వివిపి డిసిహెచ్ఎస్ డా.వై. హిమదేవి, నర్సింగ్ సూపరింటెండెంట్ వెంకట రమణమ్మ, తదితర హెచ్.డి.ఎస్. సభ్యులు, అన్ని విభాగాల వైద్యాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# "కలలు కనడం సరిపోదు వాటిని కార్యరూపంలోకి తెచ్చే దిశ తెలుసుకో!"

ఒక విద్యార్థి విజయాన్ని సాధించాలంటే ముందుగా దిశ అవసరం. "దిశ అంటే లక్ష్యం" ఎందుకంటే లక్ష్యం లేకుండా ప్రయాణం ప్రారంభిస్తే అది ఎక్కడ ముగుస్తుందో ఎవరికీ తెలియదు. చాలా మంది విద్యార్థులు కష్టపడి చదువుతారు కానీ తాము ఏ స్థాయికి చేరుకోవాలనుకుంటున్నారో స్పష్టత ఉండదు. అందుకే వారు ఎంత శ్రమించినా ఫలితాలు తగినంతగా రావు. లక్ష్యం ఉన్న విద్యార్థి మాత్రం ప్రతి అడుగు ముందుగానే ఆలోచించి వేస్తాడు.

"హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో" జరిగిన ప్రసిద్ధ పరిశోధనలో 83 శాతం మంది విద్యార్థులకు ఎలాంటి లక్ష్యాలు లేకపోవడం, 14 శాతం విద్యార్థులకు లక్ష్యాలు ఉన్నప్పటికీ వాటిని రాయకపోవడం, కేవలం 3 శాతం విద్యార్థులు మాత్రమే తమ లక్ష్యాలను రాసుకున్నారని తేలింది. పదేళ్ల తర్వాత ఆ 3 శాతం విద్యార్థులు మిగతా వారందరిని మించిపోయి అత్యంత విజయవంతమైన జీవితాలు గడిపారు. దీని అర్థం స్పష్టంగా ఉంది ు కలలు కనడం మాత్రమే సరిపోదుబీ వాటిని రాసుకోవడం, వాటిని కొలవగలిగే విధంగా నిర్ణయించుకోవడం అవసరం.

లక్ష్యాన్ని నిర్ణయించడం అంటే కేవలం "మంచి మార్కులు రావాలి" లేదా "పరీక్షలో మొదటి ర్యాంకు రావాలి" అనుకోవడం కాదు. నిజమైన లక్ష్యం "స్పష్టంగా" ఉండాలి, "కొలవగలిగినది" కావాలి, మన "సామర్థ్యానికి సరిపోవాలి,"మన లిభవిష్యత్తుతో అనుసంధానమై ఉండాలిలి , అలాగే దానికి ఒక "గడువు' కూడా ఉండాలి.

ఉదాహరణకు "నేను బోర్డు పరీక్షల్లో తొంభై శాతం మార్కులు సాధిస్తాను" అనే లక్ష్యం స్పష్టమైనది. "రోజుకు రెండు అధ్యాయాలు చదువుతాను'' అంటే కొలవగలిగినది. ''రోజుకు అరగంట బలహీనమైన విషయం మీద కేటాయిస్తాను" అంటే సాధ్యమైనది. "సైన్స్ విభాగంలో ప్రవేశం కోసం మంచి మార్కులు కావాలి" అంటే సంబంధితమైనది. "ఫిబ్రవరి పదో తేదీ లోపు సిలబస్ పూర్తి చేస్తాను" అంటే కాలపరిమితి ఉన్నది.

ఇలాంటి లక్ష్యాల నిర్ణయాన్ని తెలివిగా ఆలోచించి నిర్ణయించే పద్ధతి అని అంటారు. ఈ విధానం లక్ష్యం స్పష్టమైనది, కొలవదగినది, సాధ్యమైనది, సంబంధితమైనది, గడువు గలదిగా ఉండాలని సూచిస్తుంది.కానీ లక్ష్యాలు సెట్ చేయడమే కాదు ు వాటిని సుస్థిరంగా, సమతుల్యంగా ఉంచడం కూడా ముఖ్యం. అందుకోసం మూడు అంశాలు గుర్తుంచుకోవాలి ు

మొదట, లక్ష్యం ఆరోగ్యానికి లేదా కుటుంబ సమతౌల్యానికి హాని కలిగించకూడదు.రెండవది, పెద్ద లక్ష్యాన్ని చిన్న దశలుగా విభజించి ఒక్కో దశను పూర్తి చేస్తూ ముందుకు సాగాలి.మూడవది, దానికి అవసరమైన పుస్తకాలు, మార్గదర్శకులు, సాధనాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలి.ఉదాహరణకు ఒక విద్యార్థి "నేను మార్చి 2026 పరీక్షల్లో తొంభై శాతం మార్కులు సాధిస్తాను. ప్రతి నెల పది అధ్యాయాలు పూర్తి చేస్తాను. ప్రతి వారం ఒక మాక్ టెస్ట్ రాస్తాను'' అని నిర్ణయించుకుంటే అది ఒక సుస్థిర లక్ష్యం అవుతుంది.లక్ష్యాన్ని కార్యరూపంలోకి మార్చేందుకు అత్యంత ఫలప్రదమైన ఒక శాస్త్రీయ పద్ధతి ఉంది ు లిఅదే వూప్ (%బొూ్రా%) పద్ధతి.లి ఈ పద్ధతిని మనోవిజ్ఞాన లిశాస్త్రవేత్త డాక్టర్ గాబ్రియెల్ ఓటింగెన్ 20 సంవత్సరాల పరిశోధన తర్వాత అభివృద్ధి చేశారు.లి



వూప్ అంటే ు లివిష్, అవుట్‌కమ్, ఆబ్సాకిల్, ప్లాన్.లి

మొదటగా విష్ అంటే మనసులో ఉన్న నిజమైన కోరిక. ఉదాహరణకు "నేను గణితంలో మెరుగుపడాలి."

తర్వాత అవుట్‌కమ్ అంటే ఆ కోరిక నెరవేరితే కలిగే ఫలితం ు "అలా చేస్తే నాకు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, గురువులు ప్రశంసిస్తారు." ఈ దశలో మన మెదడు విజయాన్ని ముందుగానే దృశ్యరూపంలో ఊహిస్తుంది. ఈ దృశ్యకల్పన మెదడులో ప్రేరణ కేంద్రాలను ఉత్తేజపరుస్తుంది.

తర్వాత ఆబ్సాకిల్ అంటే అడ్డంకి. మనకు లక్ష్యం ఉన్నా దాన్ని అడ్డుకునే అంతర్గత లేదా బాహ్య అడ్డంకులు ఉండవచ్చు. ఉదాహరణకు "ఫోన్ వల్ల దృష్టి చెదురుతుంది'' లేదా "చదివేటప్పుడు విసుగు వస్తుంది." ఈ దశలో మనం ముందుగానే సమస్యను గుర్తిస్తాము.

చివరిగా ప్లాన్ అంటే ప్రణాళిక. అంటే "ఈ అడ్డంకి వస్తే నేను ఏమి చేస్తాను?" అన్నది నిర్ణయించుకోవడం. ఉదాహరణకు "ఫోన్ దృష్టి తిప్పితే, నేను అరగంట పాటు దాన్ని సైలెంట్‌లో పెడతాను." లేదా "చదువుతున్నప్పుడు విసుగు కలిగితే, ఐదు నిమిషాల విరామం తీసుకుని తిరిగి మొదలుపెడతాను."

ఈ ఇఫ్%-%దెన్ విధానం మన ఆలోచనను ఆటోమేటిక్ చర్యగా మారుస్తుంది. దీని వల్ల మన మెదడు అడ్డంకిని ఎదుర్కొన్నప్పటికీ దిశ మార్చకుండా ముందుకు సాగుతుంది.

లక్ష్యాలు సాధించడానికి క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం. ప్రతిరోజూ చిన్న దశలను పూర్తి చేయడం, పూర్తి చేసిన తర్వాత "నేను చేశాను" అని మనసులో చెప్పుకోవడం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. తల్లిదండ్రులు పిల్లల లక్ష్యాలను గౌరవించి, ప్రతి దశలో ప్రోత్సాహం ఇవ్వాలి. ఒత్తిడి కాకుండా సహకారం ఇవ్వడం, పిల్లలతో కలిసి వారానికొకసారి పురోగతిని పరిశీలించడం ఎంతో ఉపయోగకరం. పిల్లలు తమ లక్ష్యాలను స్వయంగా నిర్ణయించినప్పుడు బాధ్యతా భావం పెరుగుతుంది.

మొత్తానికి, విద్యార్థి కలలు కట్టడమే కాకుండా వాటిని రాయాలి, వాటికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి, మరియు రోజూ ఆ లక్ష్యాన్ని గుర్తుచేసుకుంటూ చిన్న అడుగులు వేయాలి. అప్పుడు విజయం దూరంగా ఉండదు. ఎందుకంటే స్పష్టమైన దిశలో నడిచే వ్యక్తిని ఎవరూ ఆపలేరు.

లక్ష్యం నిర్ణయించు, ప్రణాళిక రూపొందించు, ఆచరించు ు విజయం నీ వైపే నడుస్తుంది.

జైనుద్దీన్ మహ్మద్
Certified Career Analyst and
Counsellor of International studies.
9392418552

# సిక్కుల సంక్షేమానికి అండగా ఉంటాం: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి,భారతశక్తి ప్రతినిధి, నవంబర్ 6:



సిక్కుల సంక్షేమానికి అన్ని విధాల అండగా ఉంటామని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని గురుద్వారాను గురు నానక్ జయంతి సందర్భంగా ర్యాలీ లో పాల్గొని సందర్శించారు. ఈ సందర్భంగా సిక్కు మతస్తులతో కలిసి డోలక్ వాయిస్తూ భజనలో పాల్గొన్నారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ... గురుద్వారా కి వెళ్లే దారిలో కమాన్ ఏర్పాటు చేయడమే కాకుండా సర్దార్ల కోరిక మేరకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ ని కూడా ఏర్పాటు చేయిస్తానని అందుకు సంబంధించిన డిజైన్ రెడీ చేసుకోవాలని జగ్గారెడ్డి సర్దార్లకు సూచించారు. సిక్కుల సంక్షేమానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డిని సిక్కు మతస్తులు సర్దార్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురుద్వారా ప్రతినిధులు సిక్కు సర్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవల బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి భారతశక్తి ప్రతినిధి , నవంబర్ 6 :

జిల్లాలో ఆరోగ్య సదుపాయాల నాణ్యత పెంపునకు అధికారులు, వైద్య సిబ్బంది మరింత శ్రద్ధ తీసుకొని పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 17వ కామన్ రివ్యూ మిషన్ బృందం డీ-బ్రీఫింగ్ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సమీక్షలో జిల్లాలోని ప్రాంతీయ ఆస్పత్రి, మాతా, శిశు సంరక్షణ కేంద్రాలను సందర్శించి మానవ వనరులు, ల్యాబ్ సదుపాయాలు, ఫార్మసీ, డైట్, ఆసుపత్రిలో వస్తున్న ఇన్, అవుట్ పేషంట్‌ల పరిమాణం, పారిశుద్ధ్యం,సేవలపై సమగ్ర సమీక్ష జరిపింది. భారత ప్రభుత్వ ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 3 నుండి 5 వరకు ఈ సంగారెడ్డి జిల్లాలో బృందం పర్యటించింది. పర్యటనలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు ఆరోగ్య సంస్థల్లో అందిస్తున్న సేవలు, మానవ వనరులు, ఔషధాల లభ్యత, మాతృ - శిశు ఆరోగ్య సేవల అమలు, ఆయుష్మాన్ భారత్ వెల్‌నెస్ సెంటర్ల ప్రగతి తదితర అంశాలను పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వాసుపత్రి, పటాన్‌చెరు ఏరియా హాస్పిటల్, నారాయణఖేడ్ ఏరియా హాస్పిటల్,సదాశివ్ పేట సిహెచ్‌సి, ఆత్మకూరు, కంగ్టి, ఆర్‌సీ పురం ప్రాథమిక కేంద్రాలు, మార్ప్బ నగర్ %ఖ-ూాఎజ%, ఇందిరానగర్ బస్తీ దవాఖాన, ఆయుష్ డిస్పెన్సరీలను సందర్శించి వివరాలు సేకరించారు.

బృందానికి టీమ్ లీడర్‌గా ప్రాంతీయ డైరెక్టర్, ఆరోగ్యం %డ% కుటుంబ సంక్షేమ శాఖ,( తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ ) డాక్టర్ అనురాధ



మేడోజు వ్యవహరించారు. సభ్యులుగా డాక్టర్ సంతోష్ నాయక్ %-% కన్సల్టెంట్, డాక్టర్ రంజన్ దాస్ %-% ప్రతినిధి, హైదరాబాద్ డాక్టర్ కవిత చౌదరి %-% సీనియర్ కన్సల్టెంట్, అరుణ్ శర్మ %-% ఫైనాన్స్ కన్సల్టెంట్, ఆర్టి నరేడా %-% కన్సల్టెంట్, డాక్టర్ పర్వీన్ సుల్తానా %-% సీనియర్ మెడికల్ ఆఫీసర్ హైదరాబాద్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా కామన్ రివ్యూ మిషన్ బృందం సమర్పించిన సూచనలను జిల్లాలో అమలుపచ్చి వైద్య ఆరోగ్య సేవలను మెరుగుపరిచేందుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు . ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి నాగ నిర్మల , జి జి హెచ్ సూపరెంటెండెంట్ మురళీకృష్ణ , డిసిహెచ్‌ఓ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం ఎంపీఓ చంద్రశేఖర్.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 6 (భారత శక్తి):వనల్ పడ్, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన బాల్యవివాహాల నివారణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే కార్యక్రమం వనాల్ పడ్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీ ఓ. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయని, విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టి భవిష్యత్తును సుసంపన్నంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి గాయత్రి మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సెమీకండక్టర్ హబ్ గా భారతదేశం

## గీతం కార్యశాల ప్రారంభోత్సవంలో ఐఐటీ భువనేశ్వర్ ప్రొఫెసర్ ఆశాభావం

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 6:

భారతదేశం ప్రపంచ సెమీకండక్టర్ హబ్ గా మారే దిశగా క్రమంగా పురోగమిస్తోందని ఐఐటీ భువనేశ్వర్ లోని ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.విజయ శంకర్ ఆశాభావం వ్యక్తపరిచారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధస్సు/మెషీన్ లెర్నింగ్- 5జీ నుంచి 6జీకి నడిచే కమ్యూనికేషన్, అనుసంధానించిన ఇంటెలిజెన్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాలను గురువారం ఆయన జ్యోతి ప్రజ్వలతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ విజయ శంకర్ మాట్లాడుతూ, 28 నుంచి 22 నానోమీటర్ల వంటి అధునాతన నోడ్ లలో కొత్త సౌకర్యాలు వస్తున్నందున, భారతదేశ సెమీకండక్టర్ తయారీ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. '2028 నాటికి మన మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్ లకు శక్తినిచ్చే స్వదేశీ తయారీ చిప్ లు, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లను కలిగి ఉంటామని ఆశిస్తున్నాం. టాటా ఎలక్ట్రానిక్స్ వంటి పరిశ్రమ బలమైన భాగస్వామ్యంతో, భారతదేశం ప్రపంచ సరఫరా గొలుసు (సప్లయ్ చైన్)లో కీలక పాత్ర పోషించనుంది' అని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థ కృత్రిమ మేధస్సు, సమాచార, వైద్య, ఉపగ్రహ, రక్షణ రంగాలలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. బలమైన తయారీ సౌకర్యాలు నెలకొల్పాక, భారతదేశం వికసిత్, ఆత్మనిర్భర్ భారత్ (అభివృద్ధి చెందిన, స్వావలంబన దేశం)గా మారే దిశగా ముందుకు సాగుతోందన్నారు.గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ఛార్జ్ డైరెక్టర్, ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె. మంజునాథాచారి



గీతంలోని కమ్యూనికేషన్ టెక్నాలజీ, పరిశోధన మౌలిక సదుపాయాలను వివరించారు. అధునాతన ప్రయోగశాలలు, లైసెన్సు పొంది సాంకేతికతను గీతం వినియోగిస్తోందని, ఆయా సదుపాయాలను వివిధ వర్సిటీల నుంచి వచ్చిన విద్యావేత్తలంతా సందర్శించి, తగు సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి, 5జీ, 6జీలో తాజా పరిణామాలను సమగ్రంగా పరిశీలించమని సదస్యులను ప్రోత్సహించారు. ఏఐ/ఎంఎల్ తదుపరి తరం కమ్యూనికేషన్ వ్యవస్థలను ఎలా మారుస్తుందో అర్థం చేసుకోవడానికి విద్యావేత్తలు, పరిశ్రమలను ఒకచోట చేర్చడమే ఈ కార్యశాల లక్ష్యమని కన్వీనర్ డాక్టర్ సీహెచ్. ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ రెండు రోజుల వర్క్ షాపులో ఐఐటీలు, ఇస్రో, డీఆర్ డీవో, ఇతర సంస్థల నుంచి ప్రముఖ వక్తలు నైపుణ్యోపన్యాలు చేయనున్నారు. డాక్టర్ ఇ.అరుణ్ జ్యోతి వందన సమర్పణతో ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది.

# క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

## అట్టహాసంగా 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభం.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 6 (భారత శక్తి): క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సోన్ మండలంలోని లెఫ్ట్ పోచంపాడు గ్రామంలోని, తెలంగాణ బాలికల సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలో 11వ రాష్ట్ర జోనల్ లెవెల్ స్పోర్ట్స్ %డ% గేమ్స్ మీట్ 2025- 26 క్రీడా పోటీల కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జోన్ పరిధిలో నాలుగు జిల్లాలకు చెందిన 1190 మంది విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో పాల్గొనబోతున్నారని తెలిపారు. క్రీడా స్ఫూర్తిని నిలబెడుతూ, ఆటల పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జీవితంలో గెలుపోటములు సహజమని, ఓడినవారు నిరాశ చెందకుండా గెలుపు కోసం మళ్లీ ప్రయత్నిస్తూ, గెలుపొందిన వారు మరింత మంచి ఫలితాలు సాధించేలా పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని వివరించారు. బాలికలు, బాలురితో సమానంగా విద్యార్థి దశ నుంచే క్రీడలను జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. క్రీడల వల్ల శారీరక మానసిక ప్రశాంతత కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత సమాజంలో బాలికలు అన్ని రంగాలలో పైచేయి సాధిస్తున్నారని తెలిపారు. ఇటీవలి మహిళా క్రికెట్ ప్రపంచ కప్ విజేతగా భారత దేశ మహిళా జట్టు నిలవడం ఉదహరిస్తూ, బాలికలు క్రీడలను కెరీర్ గా ఎంచుకోవాలని సూచించారు. క్రీడల అభివృద్ధికి పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని, ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకుంటూ క్రీడల్లో పాలుపంచుకోవాలని తెలిపారు. క్రీడల్లో భాగస్వామ్యం అవ్వడం ద్వారా పొందిన ధ్రువీకరణ పత్రాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సులువు అవుతుందని చెప్పారు.

విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో చదువును ఆపవద్దని, ఉన్నత చదువులు చదివిన వారికి ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ విషయాలు విద్యార్థులకు తెలియజేసేలా పాఠశాలల్లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు



నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీలలో పాల్గొనబోయే విద్యార్థులకు, కార్యక్రమ నిర్వాహకులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, క్రీడల్లో పాల్గొనబోయే విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఆటలు ఆడాలని తెలిపారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని వివరించారు. గతంతో పోలిస్తే క్రీడల్లో బాలికల భాగస్వామ్యం పెరిగిందని తెలిపారు. సీఎం కప్ పోటీలలో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని, గతంలో ఎన్నడూ లేని విధంగా పతకాలు సాధించాలని గుర్తుచేశారు.

అంతకుముందు క్రీడ పోటీల్లో పాల్గొనబోయే వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు, ఎన్ సి సి పరిచయ కవాతును నిర్వహించారు.

జాతీయ జెండా, కార్యక్రమ జెండాలను కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. నిర్వాహకులు కలెక్టర్ అధికారులకు జ్ఞాపికలను అందజేశారు. ఆ తర్వాత తొలి రోజు నిర్వహిస్తున్న క్రీడలలో పాల్గొంటున్న విద్యార్థులను పరిచయం, చేసుకొని వాలీబాల్ ఆడటం ద్వారా క్రీడా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డిఐఈఓ పరశు రాం, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ మల్లేష్, ఇతర అధికారులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

## జ్యోతి వెలిగించ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, నవంబర్6 (భారతశక్తి ప్రతినిధి):మానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాఠవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.జూన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. 6, 7, 8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ వంటి



క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ప్రిన్సిపాల్ జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ ముఖ్య నాయకులు



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 06: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రముఖ నాయకులు ముందుకు వచ్చారు. ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి మొహమ్మద్ అలీ షబ్బీర్ , బొరబండ కార్పొరేటర్ బాబ ఫాసియొద్దిన్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాస్ రావు, మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్ తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ ప్రజల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలు భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ ని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.

# బాసరలో కార్తీక పౌర్ణమి ఉత్సవాల అంగరంగ వైభవం

## ఆధ్యాత్మిక శోభతో మెరిసిన గోదావరి తీరాలు



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 6 (భారత శక్తి): కార్తీక పౌర్ణమి సందర్భంగా బాసర గోదావరి తీర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కాంతివంతంగా మారింది. వేలాదిమంది భక్తులు తెల్లవారుజాము నుంచే గోదావరిలో స్నానం చేసి, బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు.రాత్రి నిర్వహించిన గంగా హారతి, జ్వాలాతోరణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు, వైదిక బృందం వేదమంత్రాలతో గోదావరి తీరాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు ఉత్సవాలలో పాల్గొని గంగా హారతికి హాజరయ్యారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. గోదావరి తీరమంతా దీపాల కాంతులతో నిండిపోగా, భక్తుల భజనలు, హారతుల నినాదాలతో బాసర పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఏఎస్పి లు అవినాష్ కుమార్, రాజేష్ మీనా తదితర అధికారులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

## కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 06: సిఐటియూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం



ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న రెండు కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డులో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే, హెడ్మాస్టర్లు, టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఈరోజు ఈ అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం ఈరోజు వంట కార్మికులుగా కొనసాగుతున్నారు. కాబట్టి అధికారులైనా ఎమ్మెల్యే మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సరస్వతి, ప్రమీల, పరశురాములు, దుర్గయ్య, సత్తయ్య, వాణి, స్వప్న రెడ్డి, రజిత, షబ్బీర్, జావీద్, కార్మికులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) నవంబర్ 06: కామారెడ్డి పట్టణానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి లబ్ధిదారులకు చెందిన చెక్కులను పంపిణీ చేశారు.

# మహిపాల్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి.

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)నవంబర్6:



పరకాల మండలం పోచారం గ్రామంలో ఇటీవలే పిడుగుపాటుతో మృతిచెందిన కూస(గోనె) మహిపాల్ కుటుంబాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మహిపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘటన వివరాలు కుటుంబసభ్యులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. పిడుగు పాటుతో మృతిచెందిన మహిపాల్ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే తక్షణ సహాయాన్ని వెంటనే అందేలా చూడాలన్నారు. మృతుడి కుటుంబానికి అన్నివిధాల ఆదుకుంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# చరిత్రాత్మక నగరం వరంగల్‌లో ఆర్.ఎస్. బ్రదర్స్ సరికొత్త షోరూమ్ శుభారంభం

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)నవంబర్6:రీటైల్ వ్యాపారంలో బ్రాండ్ ఇమేజ్ సృష్టించిన ఆర్.ఎస్.బ్రదర్స్, దక్షిణ భారతదేశంలో విస్తరణలో భాగంగా గురువారం తెలంగాణలో చరిత్ర సృష్టించిన వరంగల్ నగరంలో తమ సరికొత్త షోరూమ్ అంగరంగ వైభోగంగా శుభారంభం చేసింది.వ్యాపారరంగంలో ప్రముఖ దార్శనికుల్కెన లిపి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు, దివంగత పి.సత్యనారాయణ సుదూర దృష్టితో ప్రణాళికాబద్ధంగా నెలకొల్పిన ఆర్.ఎస్.బ్రదర్స్ సంస్థ – సంప్రదాయాన్ని, ఆధునిక ఫ్యాషన్లను మేళవించి భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారులకు చేరువవుతోంది. అందులో భాగంగా వరంగల్‌లోని సరికొత్త షోరూమ్ వైవిధ్యభరితమైన అభిరుచులు కలిగిన నగరవాసుల హృదయాల్ని చూరగొంది. ప్రముఖ లిసినీతార శ్రీలీలలి ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతిని వెలిగించి, కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె సరికొత్త షోరూమ్‌ను సందర్శించి వరంగల్‌లోని షాపింగ్‌ప్రియులకు ఇది అందమైన కొనుగోలు గమ్యంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్.బ్రదర్స్ రీటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ డైరెక్టర్లు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, వినియోగదారుల అభిరుచుల వైవిధ్యానికి తగినట్లుగా తమ బ్రాండ్ మరింతగా విస్తరిస్తుందని అన్నారు. మారుతున్న పోకడలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నాణ్యతతో, సరసమైన ధరలతో కొత్తదనాన్ని అందించగలమని, ఇతర ప్రాంతాలలో కొత్త షోరూమ్స్ నెలకొల్పనున్నామని చెప్పారు. వరంగల్‌లో షోరూమ్‌లో విక్రయానికి అందుబాటులో ఉంచిన వస్త్ర వైవిధ్యంలో- కుటుంబంలోని అన్ని తరాల అభిరుచులను ప్రతిబింబించే వుమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్ లిరూ.149ల ప్రారంభ ధరతోలి కొనుగోలుదారులను ఆకట్టుకున్నాయి. కంచిపట్టు చీరలు, డిజైనర్ లెహెంగాలు మొదలుకుని పర్వదినాల్లో ధరించే కుర్తాలు, ఆకర్షణీయమైన వెస్టన్‌వేర్ వంటివి కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నాయి.సంస్థ లిచ్కెర్‌పర్సన్, హెూల్ ట్కెం డ్కెరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లులి , తమ వరంగల్ షోరూమ్‌లో వెడ్డింగ్ కలెక్షన్స్, పెళ్లి కుమార్తె సంప్రదాయ వస్త్రాలంకరణకు సంబంధించిన సాధికారికమైన పనితనంలోని ప్రత్యేకత గురించి వివరించారు.సంస్థ లిమేనేజింగ్ డ్కెరెక్టర్ సీర్ణ రాజమౌళిలి %-% భారతదేశ వ్యాప్తంగా కొనుగోలుదారుల అభిరుచుల్ని, తాజా ఫ్యాషన్లను ప్రతిబింబించే వస్త్రశ్రేణి తమ వద్ద లభిస్తోందని చెప్పారు.సంస్థ లిహెూల్ ట్కెం డ్కెరెక్టర్ తిరువీధుల ప్రసాదరావులి వరంగల్‌వాసులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ వరంగల్‌లోని కొనుగోలుదారులు మెచ్చుకునే వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఆకర్షణీయమైన ఫ్యాషన్లతో, అందుబాటు ధరలలో ఒకే చోట లభిస్తోందని, పండగలు, వివాహాది శుభకార్యాలకు అవసరమైన షాపింగ్ కోసం తమ షోరూమ్‌కి విచ్చేయాల్సిందిగా కోరారు.

# స్పెషల్ లోక్ అదాలత్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

* **జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కర్ణ కుమార్..**
* **జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీ వాణి..**



ఎల్బీనగర్, నవంబర్ 06 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు, రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో రేపు శనివారం రంగారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని కోర్టుల్లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించబడనున్నది. లోక్ అదాలత్ అనేది స్వచ్ఛంద సమ్మతి, పరస్పర అవగాహన, సఖ్యతా పద్ధతిలో వివాద పరిష్కారం జరిగే వేదిక. ఇది ప్రజలకు సులభం, వేగవంతం ఖర్చు తక్కువగా ఉండే న్యాయ విధానం.లోక్ అదాలత్ లో కేసులు పరస్పర అంగీకారంతో పరిష్కరించబడిన పక్షంలో, తీర్పు తుది, కోర్టులో తిరిగి అప్పీల్ చేసే అవకాశం ఉండదు. తద్వారా ఇరుపక్షాలకూ న్యాయం త్వరగా అందుతుంది.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో క్రింది రకాల కేసులు పరిష్కరించబడతాయి:

- పెండింగ్ ఉన్న సివిల్ కేసులు, రికవరీ కేసులు
- పెండింగ్ క్రిమినల్ కంపౌండబుల్ కేసులు
- చెక్ బౌన్స్ కేసులు (ఎన్.ఐ.యాక్ట్)
- కుటుంబ, వివాహ సంబంధ కేసులు
- విద్యుత్, టెలికాం, బ్యాంక్, ఇన్సూరెన్స్ తదితర సంస్థల కేసులు

ప్రీలిటిగేషన్ దశలో ఉన్న వివాదాలు,అందువలన కక్షిదారులు, న్యాయవాదులు, ప్రజలు రాబోయే ఈ ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమంలో తమ కేసులను పరిష్కరించుకునేలా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ విజ్ఞప్తి చేస్తున్నది.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత కోర్టుల న్యాయమూర్తులు, అడ్వకేట్లు, సిబ్బంది సక్రమంగా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలియజేయబడిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కర్ణ కుమార్, శ్రీ మతి పి.శ్రీవాణి, కార్యదర్శి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇరువురు కలిసి ప్రకటన చేశారు.




## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి...!

ఎల్బీనగర్, నవంబర్ 06 (భారత శక్తి): హయత్‌నగర్ డివిజన్‌లోని శారద నగర్ సంక్షేమ సంఘం భవనంలో, శారద నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఈరోజు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని, ఇటువంటి నేరాల నుంచి రక్షణ పొందేందుకు సైబర్ అవగాహన చాలా అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ విభాగం ప్రతినిధులు ఏసీపీలు హరికృష్ణ, శివ శంకర్ గౌడ్, ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, లక్ష్మీనారాయణ, నరేష్ కుమార్, కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు, యువత, మహిళలు, మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## మా ప్లాట్లు మాకిచ్చిన హైడ్రాకు థాంక్స్..!

* **హైడ్రాకు మద్ధతుగా ర్యాలీలు నిర్వహించిన కాలనీవాసులు**

హైదరాబాద్: నవంబర్ 06 (భారత శక్తి): అప్పటి రోజులు గుర్తుకు వస్తుంటే భయమేస్తోంది. ఆ భయాన్ని పారదోలి.. మా ప్లాట్లు మాకు వచ్చేలా చేసిన హైడ్రాకు ధన్యవాదాలు అంటూ పోచారం మున్సిపాలిటీలోని దివ్యానగర్ లేఔట్‌లోని 2218 మంది ప్లాట్ యజమానులు చెబుతున్నారు. హైడ్రాకు ఎన్నిసార్లు థాంక్స్ చెప్పినా సరిపోదు. అందుకే నేడు కూడా ర్యాలీ నిర్వహించి ధన్యవాదాలు చెబుతున్నామని.. గురువారం ర్యాలీ నిర్వహించిన సందర్భంగా తెలిపారు. వాస్తవానికి రహదారుల ఆక్రమణ, పార్కుల దురాక్రమణను హైడ్రా తొలగించింది. కాని మాకదే పెద్ద మేలు అయ్యింది. అడ్డుగోడలు తొలగడంతో మా ప్లాట్లకు మేము వెళ్లడానికి వీలు కుదిరిందంటూ నాటి పరిస్థితులను గుర్తు చేశారు. హైడ్రా గాని రంగంలోకి దిగకపోతే.. రహదారులు, పార్కులు మాయమై.. తమ ప్లాట్లు ఎక్కడ ఉన్నాయో గుర్తించలేని పరిస్థితి అంటూ హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది జనవరి నెల 25వ తేదీన దాదాపు 200 ఎకరాల్లో 2218 ప్లాట్లుగా విస్తరించిన దివ్య లేఔట్ చుట్టూ 4 కిలోమీటర్ల మేర నిర్మించిన ప్రహరీని హైడ్రా తొలగించింది. అప్పుడు సంబరాలు చేసుకున్నాం. ప్రహరీ నిర్మించి తమ ప్లాట్లలోకి వెళ్లకుండా నల్లమల్లారెడ్డి ఆంక్షలు విధించడంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితుల్లో హైడ్రాను ఆశ్రయించామని అప్పటి రోజులు గుర్తు చేసుకున్నారు. నల్ల మల్లారెడ్డి కోట గోడలు, అడ్డు గోడలు బద్ధలు కొట్టి 2218 మంది ప్లాట్లకు విముక్తి కల్పించిన హైడ్రాకు ధన్యవాదాలంటూ మరో సారి ర్యాలీ నిర్వహించి,అదే లే ఔట్‌లో సమావేశమయ్యారు ప్లాట్ యజమానులు. హైడ్రాకు మరోసారి ధన్యవాదాలంటూ నినదించారు.

* **గోడ కూలింది...కాలనీలకు దారి దొరికింది...**

4 కిలోమీటర్ల మేర ఉన్న భారీ ప్రహరీని కూల్చివేయడంతో.. ఏకశిలా లేఔట్, వెంకటాద్రి టౌన్‌షిప్, సుప్రభాత్ వెంచర్ 1, మహేశ్వరి కాలనీ, కచ్చవాణి సింగారం, ఏకశిలా పీర్జాదిగూడ రోడ్డు, బాలాజీనగర్, సుప్రభాత్ వెంచర్ 4, వీజీహెచ్ కాలనీ, ప్రతాప్ సింగారం రోడ్డు, సుప్రభాత్ వెంచర్ 2, 3, సాయిప్రియ, మేడిపల్లి, పర్వతపురం, చెన్నారెడ్డి కాలనీ, హిల్స్ వ్యూ కాలనీ, ముత్తెల్లిగూడ నివాస ప్రాంతాలకు దారి దొరికిందని ఆయా ప్రాంతాల నివాసితులు సంతోషం వ్యక్తం చేశారు. తమ ప్లాట్‌ను తామే చూడాలన్నా, వేరే వాళ్లకు చూపాలన్నా.. అనుమతి ఉండేది కాదు.. నల్ల మల్లారెడ్డి నిర్దేశించిన సమయంలోనే రావాల్సి ఉంటుందని.. గేటు దగ్గర ఎంట్రీ పుస్తకంలో వివరాలన్నీ రాసిన తర్వాత వారికి ఇష్టమైతే వదిలేవారు.. లేదంటే లేదు.. ఏమాత్రం వారిని ప్రశ్నించినా అక్కడివారు తమను కొట్టి పంపించేసేవారు అని హైడ్రా రాక ముందు రోజులను గుర్త చేసుకున్నారు. అలాగే మిర్జాలగూడ మున్సిపాలిటీలోని పర్వతాపురంలో ముస్లిం, క్రిస్టియన్ మతస్తుల శ్మశాన వాటికలను కూడా అక్కడి వారు కబ్జా చేయగా హైడ్రా వచ్చి విడిపించిందని పలువురు స్థానికులు దివ్యానగర్ లేఔట్‌లోని ప్లాట్ యజమానులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు.



### ప్రైవేట్ లెక్చరర్ల సమస్యలను
## సీఎం దృష్టికి తీసుకు వెళ్తా

: **మధుయాష్కి గౌడ్**

* **ప్రైవేట్ లెక్చరర్ ఫోరమ్ ఆధ్వర్యంలో సమావేశం,**
* **గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మధుయాష్కీగౌడ్**
* **కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరిన మధుయాష్కి గౌడ్**

హైదరాబాద్, నవంబర్ 06 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరమ్స్ లాంటి ఎన్నో సంఘాల కృషి, భాగస్వామ్యం ఉందని.. వారందరూ ఇప్పుడు కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా నిలబడి పనిచేయాలని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ లో ప్రైవేటు లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో అన్ని రంగాలు ధ్వంసం అయ్యాయని, ఫీజు రియంబర్స్ బకాయిలు రూ. 3000 కోట్ల పైన బకాయిలు పెట్టారన్నారు. లెక్చరర్స్ కి కేవలం 10 నెలల జీతాలు మాత్రమే ఇవ్వడం దారుణమని, అది కూడా చాలీచాలని జీతాలు ఇవ్వడం బాధాకరమన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు దోపిడీ లక్ష్యంగా పనిచేస్తున్నాయని.. తెలంగాణ వస్తే ఆ సంస్థలు మూతపడతాయనుకుంటే.. గత బీఆర్ఎస్ పాలనలో మరింత విస్తరించాయన్నారు. తెలంగాణ వాసులు ఏర్పాటు చేసుకున్న చిన్న కళాశాలల పరిస్థితి మరింత దిగజారిందన్నారు. ప్రైవేటు లెక్చరర్ల సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు ద్వారా అభివృద్ధి వేగవంతం అవుతుందని.. సమస్యలన్నీ వేగంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అంతకుముందు మధురానగర్ లో జరిగిన గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. నవీన్ యాదవ్ గెలుపు ద్వారా బడుగు వర్గాల చెందిన వ్యక్తికి చట్టసభల్లో ప్రాతినిధ్యం బలపడుతుందని.. అందరు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ ఫోరం అధ్యక్షులు కత్తి వెంకటస్వామి సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి

* **రాచకొండ కమిషనరేట్ సైబర్ క్రైమ్ డిసిపి - నాగలక్ష్మి**






ఎల్బీనగర్, నవంబర్ 06 (భారత శక్తి): దేశ వ్యాప్తంగా రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు వ్యాపారస్తులను, మహిళలను, విద్యార్థులను సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుంటూ జరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోకుండా జాగ్రత్తలు పాటించాలని రాచకొండ కమిషనరేట్ సైబర్ క్రైమ్ డీసీపీ నాగలక్ష్మి సూచించారు.నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కో ఆపరేటివ్ బ్యాంక్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సైబర్ క్రైమ్ నేరాలపై నాగోల్ పోలీస్ స్టేషన్ సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ నాగలక్ష్మి మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజం పూర్తిగా డిజిటలైజేషన్ దిశగా సాగుతోందని, అయితే అదే సమయంలో సైబర్ నేరాలు కూడా భారీగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అప్రమత్తంగా లేకపోతే సైబర్ నేరగాళ్లు మానసికంగా, ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురిచేస్తారు. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి మోసాలనుండి దూరంగా ఉండవచ్చని ఆమె పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ ప్రతినెల తమ పెన్షన్ ఇతర ఆర్థిక లావాదేవీలతో పాటు తమ ఖాళీ సమయంలో మొబైల్స్, ఇంటర్నెట్ వినియోగించడం పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు వారినే ప్రధాన టార్గెట్‌గా చేసుకుంటున్నారని, ఎక్కువ లాభాలు వస్తాయంటూ పెట్టుబడి లింకులు పంపడం, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మోసం చేయడం, బ్యాంకు సిబ్బంది లేదా పోలీసులమని చెప్పి వ్యక్తిగత వివరాలు దోచుకోవడం వంటి పద్ధతులతో మోసాలు జరుగుతున్నాయని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీలు హరికృష్ణ, ఏకే ప్రసాద్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.12 వందల కోట్ల మేర సైబర్ మోసాలు జరిగాయని, దేశవ్యాప్తంగా గతేడాది సుమారు రూ.18 వేల కోట్ల రూపాయల ఆర్థిక దోపిడీ నమోదైందని తెలిపారు. గుర్తు తెలియని ఫోన్ కాల్స్‌కు స్పందించరాదని, లింకులు క్లిక్ చేయరాదని, అనుమానాస్పద మెసేజీలను వెంటనే తొలగించాలని సీనియర్ సిటిజన్స్ కు సూచించారు.మొబైల్, ల్యాప్‌టాప్ వినియోగంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. వ్యక్తిగత బ్యాంక్ వివరాలు, ఓటిపిలను ఎవరితోనూ పంచుకోవద్దని వారు హెచ్చరించారు.ఏమాత్రం ఆద మరిచినా మన నుండి వెళ్లిపోయిన సొమ్ము తిరిగి రావడం ఎన్నో ఇబ్బందులు తలెత్తినప్పటికీ కూడా కష్టంగా ఉందని, దీనిని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా జాగ్రత్తతో మెలగాలని వారు తెలిపారు.ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న పోలీసు అధికారులు కూడా అవగాహన సదస్సులో పాల్గొన్న మహిళలకు, విద్యార్థులకు, సీనియర్ సిటిజన్స్ కు సైబర్ భద్రతపై వివరణాత్మకంగా సూచనలు అందించి, ప్రజల్లో అవగాహన పెంచే దిశగా పలు సలహాలు ఇచ్చారు.రాచకొండ సైబర్ క్రైమ్ ఏసిపి శివశంకర్ మాట్లాడుతూ, వృద్ధులు ఆర్థికంగా స్థిరంగా ఉండటంతో మోసగాళ్ల ప్రధాన టార్గెట్‌గా మారుతున్నారని పేర్కొన్నారు.ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచే లక్ష్యంతో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రతి బుధవారం "సైబర్ జాగ్రూక్తా దివాస్" నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలు పూర్తి అవగాహనతో సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైబర్ క్రైమ్ సెక్యూరిటీ బ్యూరో ఏసీపీలు హరికృష్ణ. కేవీఎం ప్రసాద్, రాచకొండ సైబర్ క్రైమ్ ఏసీపీ శివశంకర్. నాగోలు సీఐ మక్బూల్ జానీ, సైబర్ క్రైమ్ సిఐ నరేష్, నాగోలు ఎస్ఐ శివనాగప్రసాద్, రమేష్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, సీనియర్ సిటిజన్. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచకప్ విజేతలకు టాటా కానుక.. ఒక్కొక్కరికీ సరికొత్త సియెర్రా కారు

ఢిల్లీ, నవంబర్ 06 (భారత శక్తి): ఐసీసీ మహిళల ప్రపంచకప్‌ను తొలిసారి గెలిచి చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టుపై ప్రశంసలతో పాటు కానుకల వర్షం కురుస్తోంది. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని, ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ జట్టులోని ప్రతి క్రీడాకారిణికి తమ సరికొత్త 'టాటా సియెర్రా' ఎస్‌యూవీని బహుమతిగా అందిస్తున్నట్లు ప్రకటించింది. త్వరలో మార్కెట్లోకి రానున్న ఈ వాహనం మొదటి బ్యాచ్‌ను పూర్తిగా మహిళా జట్టుకే కేటాయించడం విశేషం. ఈ సందర్భంగా టాటా మోటార్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. "లెజెండ్స్ మీట్స్ లెజెండ్స్. భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన అద్భుతమైన ప్రపంచకప్ విజయాన్ని పురస్కరించుకుని, జట్టులోని ప్రతి సభ్యురాలికి టాటా సియెర్రాను బహుమతిగా అందిస్తున్నందుకు గర్వంగా ఉంది" అని ఆ ప్రకటనలో పేర్కొంది. క్రీడాకారిణులందరికీ టాప్‌ఎండ్ మోడల్ కార్లను అందించనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది.

*** రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన ప్రపంచకప్ విజేతలు**

మరోవైపు ప్రపంచకప్ విజేతలు గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రీడాకారులందరి సంతకాలతో కూడిన జెర్సీని రాష్ట్రపతికి బహూకరించారు. అనంతరం ప్రపంచకప్ ట్రోఫీని కూడా రాష్ట్రపతికి చూపించారు. భారత జట్టును అభినందించిన ద్రౌపది ముర్ము, వారు చరిత్ర సృష్టించడమే కాకుండా దేశంలోని యువతరానికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. "ఈ జట్టు యావత్ భారతదేశానికి ప్రతిబింబం. విభిన్న ప్రాంతాలు, సామాజిక నేపథ్యాల నుంచి వచ్చినా వారంతా ఒక్కటే 'టీమ్ ఇండియా' అని రాష్ట్రపతి కార్యాలయం ట్వీట్ చేసింది. కాగా, ఈ జట్టు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిసిన విషయం తెలిసిందే. గత వారం నవీ ముంబైలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, భారత మహిళల జట్టు తమ మొట్టమొదటి ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది.

## ఈనెల 21న..
## తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

తిరుమల, నవంబర్ 06 (భారత శక్తి): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

## వరుస ప్రమాదాలపై సీఎం చంద్రబాబు ఆవేదన..

అమరావతి, నవంబర్ 06 (భారత శక్తి): తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన వరుస ఘోర ప్రమాదాలపై ఏపీ చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు, కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనలు అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కేవలం విచారం వ్యక్తం చేయడమే కాకుండా ఈ ప్రమాదాల వెనుక ఉన్న వ్యవస్థాగత లోపాలు, పాలసీపరమైన సమస్యలను ఆయన ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా టెక్నాలజీని వాడుకోవాలని, పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పాలసీ లోపాల వల్లే ఘోరాలు**

కర్నూలు బస్సు ప్రమాదంపై స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న సంక్లిష్టతలను ముఖ్యమంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ పర్మిట్లు ఇస్తున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు నామమాత్రపు ఫీజులతో వాహన రిజిస్ట్రేషన్లు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "కర్నూలులో ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్టర్ అయింది. తెలంగాణ నుంచి ఆపరేట్ చేస్తున్నారు. ప్రమాదం జరిగింది ఏపీలో, బస్సు వెళ్లేది కర్ణాటకకు. కానీ చనిపోయింది తెలుగువారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రమాదాన్ని ఎలా చూడాలి?" అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ తరహా పాలసీ లోపాలపై చర్చించి సరిదిద్దకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

*** కాశీబుగ్గ ఘటనకు అధికారుల వైఫల్యమే కారణం**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ, ఇది స్పష్టంగా క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని అన్నారు. ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేయడంలో స్థానిక అధికారులు విఫలమయ్యారని అభిప్రాయపడ్డారు. "అక్కడి సీఐ, ఎస్సైకి తెలియకుండా ఇంత పెద్ద ఘటన ఎలా జరిగింది? క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో లోపం ఎక్కడ జరిగింది?" అని ఆయన నిలదీశారు. తెలంగాణలోని చేవెళ్ల బస్సు ప్రమాదంలోనూ భారీ ప్రాణనష్టం జరగడంపై విచారం వ్యక్తం చేశారు.

*** పటిష్ఠమైన వ్యవస్థ అవసరం**

ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం స్పందించడమే కాకుండా, అవి మళ్లీ జరగకుండా చూడటమే ప్రభుత్వాల బాధ్యత అని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం పటిష్టమైన రెగ్యులేటరీ అథారిటీ, స్పష్టమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (SOP) ఉండాలని నొక్కిచెప్పారు. ప్రమాదాల్లో ఎక్కువగా నిరుపేదలే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.


## డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలం
## మంత్రి తుమ్మల విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 06 (భారత శక్తి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పెరిగిన డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలమంటూ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేస్తున్న 'బాకీ కార్డు' ప్రచారాన్ని తిప్పికొడుతూ, బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలు, రాష్ట్రంపై పెట్టిన లక్షల కోట్ల అప్పుల సంగతేంటని నిలదీశారు. ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం తుమ్మల మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత 20 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రేవంత్ రెడ్డి పాలన కారణంగా పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచి వెళ్లిపోతున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తుమ్మల తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తవమని, రోజూ ఎందరో పారిశ్రామికవేత్తలు కొత్త పెట్టుబడులతో తెలంగాణకు వస్తున్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇటీవలి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను గుర్తుంచుకోవాలని తుమ్మల హితవు పలికారు. "పదేళ్ల బీఆర్ఎస్ పాలనను చూసిన ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారు. అలాంటి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు" అని ఆయన అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు..
## పార్టీ ముఖ్య నాయకులకు రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్, నవంబర్ 06 (భారత శక్తి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో పార్టీ ముఖ్య నాయకులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మరియు అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓటింగ్‌కు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొత్తం మంత్రులందరికీ బాధ్యతలు అప్పగించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటికే సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడపగడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కూడా గత నెల 31 నుంచి ఈ నెల 5వ తేదీ వరకు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రోడ్డు షోలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో క్షేత్రస్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహాలు, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్షించినట్లు సమాచారం.

## హైదరాబాద్ అభివృద్ధి
## ఎవరి వల్ల జరిగిందో చర్చకు సిద్ధం



* బండి సంజయ్


హైదరాబాద్, నవంబర్ 06 (భారత శక్తి): హైదరాబాద్ అభివృద్ధి ఎవరివల్ల జరిగిందో చర్చకు సిద్ధమని కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బోరబండలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... ''తులం బంగారం ఇచ్చుడు కాదు.. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే ఉన్న బంగారం గుంజుకెళ్తారు. సీఎం రేవంత్‌రెడ్డి.. ఒక్క కేసులో కూడా కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టలేదు. అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి దోచుకున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ. చార్మినార్ పైన కాషాయ జెండా ఎగరవేయడమే నా లక్ష్యం. సర్వే సంచలనాలన్నీ తలకిందులు కావాలి. డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల ఏపీ అభివృద్ధి చెందుతోంది'' అని బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## క్రికెటర్ హర్లీన్ డియోల్ చిలిపి ప్రశ్న..
## నేను అవేమీ పట్టించుకోనన్న ప్రధాని మోదీ

ఢిల్లీ, నవంబర్ 06 (భారత శక్తి): భారత మహిళల క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలిచిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన అధికారిక సమావేశంలో ఒక సరదా సంఘటన చోటుచేసుకుంది. టీమిండియా బ్యాటర్ హర్లీన్ డియోల్ అడిగిన ఒక అనూహ్యమైన ప్రశ్నతో అక్కడ వాతావరణం ఒక్కసారిగా నవ్వులతో నిండిపోయింది. సీరియస్‌గా సాగుతున్న చర్చను హర్లీన్ తనదైన శైలిలో తేలికపరిచారు. వివరాల్లోకి వెళితే... ప్రపంచకప్ విజేత జట్టును అభినందించేందుకు ప్రధాని మోదీ వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హర్లీన్ డియోల్ ఎప్పుడూ ఉత్సాహంగా, నవ్వుతూ ఉంటుందని, ఒత్తిడిలోనూ వాతావరణాన్ని తేలికగా మార్చేస్తుందని ప్రశంసించారు. ప్రధాని మాటలకు స్పందించిన హర్లీన్, వెంటనే ఆయన్నే ఒక ప్రశ్న అడగాలనుకుంది. క్రికెట్‌కు సంబంధించిన ప్రశ్న అడుగుతుందని అందరూ భావిస్తున్న తరుణంలో ఆమె ఊహించని ప్రశ్న వేసింది. "సర్, మీ చర్మం ఎప్పుడూ మెరుస్తూ ఉంటుంది. దయచేసి మీ స్కిన్‌కేర్ రొటీన్ ఏంటో చెప్పగలరా?" అని హర్లీన్ అడిగింది. ఆమె ప్రశ్న వినగానే ప్రధానమంత్రి సహా అక్కడున్న వారంతా ఒక్కసారిగా గట్టిగా నవ్వేశారు. ఆ ప్రశ్నకు ఆశ్చర్యపోయినప్పటికీ నవ్వుతూనే స్పందించిన మోదీ, "నేను అలాంటి విషయాల గురించి పెద్దగా ఆలోచించను" అని బదులిచ్చారు. అదే సమయంలో జట్టులోని మరో క్రీడాకారిణి వెంటనే అందుకుని, "సర్, అది ఈ దేశంలోని కోట్ల మంది ప్రజల ప్రేమే!" అని అనడంతో మరోసారి నవ్వులు విరిశాయి. ఈ సరదా సంభాషణలో జట్టు హెడ్ కోచ్ అమోల్ మజుందార్ కూడా పాలుపంచుకున్నాడు. "చూశారుగా సర్, ఇలాంటి వ్యక్తిత్వాలతో నేను వ్యవహరించాల్సి వస్తోంది. అందుకే నా జుట్టు తెల్లబడిపోతోంది" అని ఆయన సరదాగా వ్యాఖ్యానించడంతో సమావేశంలో మరింత సందడి నెలకొంది.

## ఇన్‌స్టాగ్రామ్ వేదికగా డ్రగ్స్ సరఫరా..
## ముగ్గురు నిందితులు అరెస్ట్

హైదరాబాద్, నవంబర్ 06 (భారత శక్తి): ఇన్‌స్టాగ్రామ్ వేదికగా నైజీరియన్‌ల సహకారంతో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముగ్గురు నిందితులను రాజేంద్రనగర్ ఎస్‌వోటీ, లా అండ్ ఆర్డర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.2లక్షలు విలువ చేసే 18 గ్రాముల ఎండీఎంఏ, 130 గ్రాముల గంజాయి, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్ తెలిపారు. బెంగళూరు నుంచి సంతోష్, సందీప్, శివకుమార్ డ్రగ్స్ తీసుకువచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. ప్రైవేటు బస్సుల్లో రవాణా చేస్తున్నట్లుగా గుర్తించామన్నారు. వీరి ద్వారా డ్రగ్స్ కొనుగోలు చేసిన వినియోగదారులు




సాయిబాబు, విశాల్ రెడ్డి, సమీర్ లను అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, మిగిలిన నిందితులను కూడా త్వరలోనే పట్టుకుంటామని డీసీపీ వివరించారు.

## అసెంబ్లీకే రాని కేసీఆర్..
## రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తారు?: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, నవంబర్ 06 (భారత శక్తి): అసెంబ్లీకే రాని కేసీఆర్.. రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తారని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ నగరం సమగ్ర అభివృద్ధి జరిగిందన్నారు. ఇవాళ లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు ఉన్నారంటే దానికి అంకురార్పణ చేసింది కాంగ్రెస్ పార్టీనేనని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా గురువారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.. మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఓఆర్ఆర్‌ను ఎన్నికల ముందు రూ.7వేల కోట్లకు గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుందని ఆరోపించారు. కేటీఆర్ తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆయన సోదరి కవిత అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. మొదటి ఐదేళ్లు కాళేశ్వరం పేరిట, ఆ తర్వాత ధరణి పేరుతో భారత రాష్ట్ర సమితి రాష్ట్రాన్ని దోచుకుందన్నారు.



ఆ సొమ్ము పంచుకునే విషయంలోనే కల్వకుంట్ల కుటుంబంలో వాటాల పంచాయతీ నడుస్తుందని విమర్శించారు. కేటీఆర్ సెంటిమెంట్ మాటలు నమ్మి మోసపోతే.. ఆ తరువాత గోస పడతారని, ప్రజలు ఆలోచించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. అంతా కలిసి సమష్టిగా ఇక్కడ అభివృద్ధి చేయాలని నిర్ణయించామని వెల్లడించారు.

# విద్యార్థులను బలి పశువులను చేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ వివాదం..

**నిరుపేదలు, సామాన్య మధ్యతరగతి పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే ఆశయంతో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫీజ్ రీఎంబర్స్ మెంట్ వ్యవహారం ఇప్పడు పూర్తిగా నీరుగారిపోతోంది.. ప్రభుత్వం నుంచి సమయానికి పైకం అందక ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు లబోదిబోమంటున్నాయి.. కాలేజీ సిబ్బందికి జీతాలు చెల్లించలేక ఉస్సూరుమంటున్నాయి.. దీంతో విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారిపోయాయని చెప్పవచ్చు.. ఎందుకంటే ప్రభుత్వం బకాయి ఫీజులను చెల్లించేంత వరకు విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీల యాజమాన్యాలు కట్టడి చేశాయి.. దాంతో పై చదువులు చదవాలన్న, చిన్నా చితకా ఉద్యోగాలు చేయాలన్నా వీలు లేని పరిస్థితుల్లో విద్యార్థి లోకం తల్లడిల్లుతోంది.. అంతో ఇంతో ఉన్న వాళ్లు కాలేజీ బకాయిలు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారు.. కనీసం అప్ప చేయలేని పరిస్థితుల్లో ఉన్న తల్లిదండ్రులు ఏమి చేయలేక ఉండిపోతున్నారు.. ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తుందని ఆశతో చూస్తూ ఉన్నారు..ఈ క్రమంలో ఒకటి రెండు ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు కోర్టుకు వెళ్లడం..తీర్పు వారికి అనుకూలంగా రావడం జరిగింది.. మిగిలిన కాలేజీల యాజమాన్యాలు కూడా కోర్టును ఆశ్రయించే పనిలో పడ్డాయి.. విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు..అసలు ఈ ఫీజ్ రీ యంబర్స్మెంట్ ప్రక్రియ వెనుకాల ఏదైనా కుట్ర కోణం దాగి ఉందా..? అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి..ఇందులో వాస్తవం ఏమిటి అన్నది చూడాలి...**






- ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థలో లోపం ఎక్కడుంది?
- ప్రభుత్వం ఆలస్యం చేస్తుందా? లేక యాజమాన్యాలు ఒత్తిడి పెడుతున్నాయా?
- విద్యార్థుల భవిష్యత్తు కాపాడటానికి ఎవరు ముందుకు రావాలి?
- రీయింబర్స్‌మెంట్ విధానాన్ని పూర్తిగా డిజిటల్ చేయడం పరిష్కారమా?
- కోర్టు మెట్లెక్కిన కొన్ని ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యం..
- ఆ కాలేజీ యాజమాన్యాలకు అనుకూలంగా తీర్పునిచ్చిన కోర్టు..
- ఇక అదే దారిలో నడువనున్న మిగతా ఇంజినీరింగ్ కాలేజీలు..
- కాలేజీ ఉద్యోగస్తులకు ఎన్నో నెలలుగా జీతాలు చెల్లించని వైనం..
- వందలాది మంది విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇంకా కాలేజీలలోనే..
- పై చదువులకు వెళ్లలేక, వచ్చిన ప్రైవేట్ ఉద్యోగాలలో చేరలేక..
- అప్పులు చేసి ఫీజులు కట్టలేక ఉసూరుమంటున్న తల్లిదండ్రులు..
- అటు కళాశాలల యాజమాన్యం, ఇటు ప్రభుత్వం రెండిటి మధ్యా నలుగుతున్న విద్యార్థులు..
- తక్షణమే పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

(స్పెషల్ కరస్పాండెంట్)

**హైదరాబాద్, నవంబర్ 06 (భారత శక్తి) :**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశం మళ్లీ తీవ్రమైన చర్చనీయాంశంగా మారిపోయింది.. ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంట్ నిధులు ఆలస్యంగా విడుదలవుతుండటంతో, అనేక ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. దీని ప్రభావం నేరుగా లెక్చరర్లపై, విద్యార్థులపై పడుతోందన్నది నిర్వివాదాంశం..

**కాలేజీల ఆర్థిక ఇబ్బందులు :**

ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో పలు కాలేజీలు లెక్చరర్లకు జీతాలు ఇవ్వలేకపోతున్నాయి. కొంతమంది ఉపాధ్యాయులు ఆందోళనలకు దిగారు. మరోవైపు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా కొన్ని కాలేజీలు నిరోధించాయి.

**కోర్టు మెట్లెక్కిన కొన్ని యాజమాన్యాలు :**

అనేక ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వంపై కోర్టులో కేసులు వేశాయి. "మాకు రావలసిన రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని నెలల తరబడి నిలిపివేయడం వల్ల నష్టపోతున్నాం" అని యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. ఒకటి రెండు కాలేజీలకు కోర్టు అనుకూలంగా తీర్పుకూడా ఇచ్చింది..

**విద్యార్థులే బలి పశువులు :**

అటు ప్రభుత్వం, ఇటు కాలేజీల యాజమాన్యాల నడుమ విద్యార్థులు బలిపశువులు అవుతున్నారు.. ప్రభుత్వం నుంచి బకాయిలు రాక, స్వయంగా ఫీజు చెల్లించే వెసులుబాటు లేక, సర్టిఫికేట్లు అందక సతమతమైపోతున్నారు..ఇది వాంఛనీయం కాదంటున్నారు విశ్లేషకులు.. విద్యార్థుల ఇబ్బందులను తక్షణమే తొలగించాలని సూచిస్తున్నారు.. రీయింబర్స్‌మెంట్ సమస్యలతో సర్టిఫికెట్లు దొరకకపోవడమే కాకుండా.. ఉద్యోగాలు లేదా ఉన్నత చదువులు కోల్పోతున్న విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. "మేమేం తప్పు చేశాం..? మా భవిష్యత్తు ఎందుకు బలి కావాలి..?" అని వారు ప్రశ్నిస్తున్నారు. మరి ప్రభుత్వం సమాధానం చెప్పగలదా..?




**తక్షణమే ప్రభుత్వం చేయాల్సినవి :**

రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో పారదర్శకత, వేగం కల్పించాలి. లెక్చరర్ల జీతాలు ఆలస్యం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. విద్యార్థుల సర్టిఫికెట్లను నిరోధించే కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే ప్రభుత్వం, కాలేజీలు, విద్యార్థి సంఘాలు కలిసి ఒక సంయుక్త కమిటీ ఏర్పాటు చేయాలి. అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది..

కానీ ఈ వ్యవహారం వెనుక ఏదో కుట్ర కోణం దాగుందని పలువురు విశ్లేషకులు వాదిస్తున్నారు..ఫీజ్ రీ యంబర్స్మెంట్ బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదని, సరిపడా నిధులు ఉన్నాయని చెబుతున్నారు.. కేవలం మధ్య, సామాన్య, నిరుపేద విద్యార్థులను ఎదగనీయకుండా.. ప్రభుత్వం, ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు కలిసి ఈ వ్యవహారం నడిపిస్తున్నారని వారు వాదిస్తున్నారు.. ఇందులో నిజానిజాలు ఏమిటో నిగ్గు తేల్చాలని " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " డిమాండ్ చేస్తోంది..

## 14 లక్షల మంది విద్యార్థులు చదువుకోలేక రోడ్ల మీదకు

- 8 వేల కాలేజీల సమ్మెకు పూర్తి మద్దతు -
- సమస్య పరిష్కారంపై ప్రభుత్వం విఫలం...కాలయాపన కోసమే కమిటీ!
- సమస్య పరిష్కారానికి అఖిలపక్షం ఏర్పాటు చేయాలి..



ఎల్బీనగర్, నవంబర్ 06 (భారత శక్తి): రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంటు బకాయిలు చెల్లించాలని గత మూడు రోజులుగా నిరవధికంగా సమ్మె చేస్తున్న కాలేజీల సమ్మెకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సమస్య పరిష్కారానికి బడ్జెటు విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ అధ్యక్షత వహించారు. వీరి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర సర్కార్ బడ్జెటు విడుదల చేయకుండా కాలయాపన చేయడానికే కమిటి ఏర్పాటు చేసారని సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయకుండా కాలయాపన చేస్తూ పేద,బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు.బడ్జెట్ విడుదల చేయకుండా సమస్యను పక్కదారి పట్టించడానికి విజిలెన్స్ దాడులు జరుపుతున్నారని విమర్శించారు. కాలేజిలు అవకతవకలకు పాల్పడితే ఏసీబీ ఇతర అనేక విచారణ సంస్థలు ఉన్నాయి కదా, అప్పుడు దాడులు చేయకుండా ఇన్ని సంవత్సరాల నుండి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు, అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు. లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. అనేక కాలేజిలు అప్పుల పాలై వందలాది కాలేజిలు మూసివేశారు.ఫీజుల బకాయిలు చెల్లించాలని మొన్నటి నుంచి రాష్ట్రంలో 8 వేల కాలేజీలు నిరవధికంగా మూసి వేసి సమ్మె జరుపుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, పేద వర్గాలు ఉన్నతంగా చదువుకొని అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక పోతున్నారు. ప్రతి దశలో ముఖ్యమంత్రులు మారినప్పుడల్లా ఈ స్కీము అమలుకు ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. బడ్జెట్ లేకపోతే మూసీ నది సుందరీకరణకు లక్షా 50 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటించారు. ఫోర్త్ సిటీ కోసం లక్షల కోట్లు కేటాయిస్తామని ప్రకటనలు జారీ చేశారు. వీటికి డబ్బులు బడ్జెటులో ఎలా వస్తాయి.గత రెండు సంవత్సరాల కాలంలో 2 లక్షల 50 వేల కోట్లు అప్పులు తెచ్చారు. చేసిన అప్పుల పైసలు ఏమి చేశారని, ప్రభుత్వం చేతకానితనాన్ని దుయ్యబట్టారు.బకాయిలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, ఇంకా ఆలస్యం చేస్తే విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటుంది. లేని పక్షంలో లక్షలాది మంది విద్యార్థులతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతాయని హెచ్చరించారు.



## లబ్దిదారులకు త్వరలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

**: మధుయాష్కి గౌడ్**

ఎల్బీనగర్, నవంబర్ 06 (భారత శక్తి): సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని.. రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తూ ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కి గౌడ్ పేర్కొన్నారు.నాగోల్ డివిజన్ ఎరుకల నాంచారమ్మ బస్తీ, వనస్థలిపురం రైతు బజార్ వద్ద డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు గురువారం మధుయాష్కి గౌడ్ ని కలిశారు. డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులుగా ఎంపిక చేసిన తమకు ఇళ్ల కేటాయింపును చేపట్టాలని కోరారు. చాలా ఏళ్లుగా సొంతింటి కల కోసం ఎదురుచూస్తున్నామని ఇళ్లు కేటాయించి తమకు న్యాయం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన మధుయాష్కి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, హౌసింగ్ విభాగ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. లబ్ధిదారులుగా ఎంపికైన వారికి త్వరలోనే ఇళ్ల కేటాయింపు చేసేలా చూస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, ఉచిత కరెంటు,రూ. 500లకే గ్యాస్ సిలిండర్ తదితర సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. త్వరలో జిహెచ్ఎంసి ప్రాంతంలోనూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనున్నట్లు వివరించారు. ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షురాలు మంజులా రెడ్డి, తదితర బస్తీ వాసులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ...!



ఎల్బీనగర్, నవంబర్ 06 (భారత శక్తి): హయత్‌నగర్ పాత గ్రామంలోని అయ్యప్ప కాలనీలో ఇటీవల పూర్తయిన సీసీ రోడ్ నిర్మాణాన్ని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ సీనియర్ సిటిజన్ భవనం వద్ద పలు చోట్ల రోడ్లపై నీరు నిల్వ ఉండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు వివరించారు.ఈ అంశాన్ని గమనించిన కార్పొరేటర్ సంబంధిత ఏఈ హేము నాయక్ కి వెంటనే సీసీ రోడ్ మరమ్మత్తు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, అలాగే బస్తీ వాసులు అలీ, పర్వీజ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.